నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 5, జూలై 2023 | 16 పేజీలు




## వారం రోజుల్లో పనులు పూర్తిగావించాలి

అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలి

మంత్రి జగదీష్‌రెడ్డి



16లో...

# వరి సాగులో యాంత్రీకరణ

- ఖర్చు తక్కువ - ఆదాయం
- కేవలం విత్తనపు వడ్లకు మాత్రమే ఖర్చవుతుంది
- వెద వరి సాగును ఆచరణలో పెట్టేందుకు ప్రస్తుతం అనేక మోడల్స్‌లో సీడ్‌డ్రిల్స్ అందుబాటులో..



**సూర్యాపేట,జులై 04, ప్రభాతవార్త :** నేరుగా విత్తే వరి సాగుకూలీల కొరత రోజురోజుకీ పెరుగుతోంది. దీంతో రైతులకు సాగు కాస్తకష్టతరమౌతోంది. సమయానికి నారు మడులు సిద్ధం అవుతున్నప్పటికీకూలీల కొరత కారణంగా నాట్లు అనుకున్న సమయానికి వేయట్లేదు.దీంతో పంట వెనక్కి జరిగి తీరా వర్షాల పాలవుతోంది. కాబట్టి,వీటన్నింటికీ ప్రత్యామ్నాయంగా దమ్ము చేయకుండా నేరుగా విత్తే వరి"సాగు చేయడం ఉత్తమం. వాతావరణ మార్పులు, రుతుపవనాల తాకిడిసరైన పంథాలో లేకపోవడం, కూలీల కొరత, అధిక కూలీ రేట్లు, పొలందమ్ముకు పెరుగుతున్న ట్రాక్టర్ల కిరాయి, ఇతర పెట్టుబడి ఖర్చులన్నింటికీఈ విధానంతో చెక్ పెట్టొచ్చు. అంతే కాదు, లాభదాయకంగా సాగుచేయవచ్చు. సంప్రదాయ వరిసాగు విధానంలో నారు పెంచటం, నాట్లువేయటం తప్పనిసరి. పొలంలో నాట్లు పడేటప్పటికే ఎకరాకు 8వేలకుపైనే ఖర్చవుతుంది. కానీ, వెదజల్లే విధానం ద్వారా యాజమానే వడ్లనువెద జల్లుతాడు. కాబట్టి, కేవలం విత్తనపు వడ్లకు మాత్రమే ఖర్చవుతుంది. ఫలితంగా రూ.6వేల వరకు ఖర్చు తగ్గించుకోవచ్చు తక్కువ ఖర్చుతో

2 లో..

## మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల
# బదిలీలకు మోక్షం

- షెడ్యూల్ విడుదల చేసిన విద్యాశాఖ
- నేటి నుండి ధరఖాస్తుల స్వీకరణ




**ప్రభాతవార్త, సూర్యాపేట :** దశాబ్ద కాలంగా ఒకే చోట పనిచేస్తున్నారు. బదిలీలు, పదోన్నతులకు నోచుకోక నానా అవస్థలు పడ్డారు. ఉపాధ్యాయులుగా విధుల్లో చేరినప్పటి నుండి అదే స్కూల్‌ను అంటిపెట్టుకుని ఉంటున్నారు. బదిలీలు చేయాలని, దశల వారీగా ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గత నాలుగైదు సంవత్సరాలుగా ఆందోళనలు చేపట్టినప్పటికీ ఫలితం లేకపోవడంతో బదిలీలపై ఆశలు వదులుకున్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా బదిలీలు జరగవని, గుండెను రాయి చేసుకుని ఉన్న చోటే పని చేసేందుకు సిద్ధమయ్యారు. బదిలీలపై ఆశలు వదులుకున్న

2లో...

# డీలర్లకు తరుగు బాధలు దూరం



బయోమెట్రిక్ విధానంలో బియ్యం

ప్రభాతవార్త-నల్లగొండ : ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా నిర్వహిచేందుకు పౌరసరఫరాల శాఖ చర్యలు తీసుకుంటోంది. రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు అందించే బియ్యం తూకం పక్కాలా ఉండేలా ఈపాస్ విధానం అమలు చేస్తోంది. ఎంఎల్ఎస్(మండల్ లెవల్ స్టాక్) పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు చేరుతున్న బియ్యం బస్తాలో తరుగుపై రేషన్ డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇబ్బందులు దూరం చేసేందుకు ఎంఎల్ఎస్ పాయింట్ల గోదాముల్లోనూ ఈపాస్ యంత్రాలతో డీలర్లకు బియ్యం కోటా

2లో...

## ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డికి దళిత మహిళల నుండి నిరసన, నిలదీసిన కార్యకర్తలు



- ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు, ప్లకార్డులు ప్రదర్శన
- గ్రామంలో కొద్దిసేపు ఉద్రిక్తత

2లో...

## మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల బదిలీలకు మోక్షం

మొదటి పేజీ తరువాయి

తరుణంలో విద్యాశాఖ మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బదిలీలకు సంబంధించి ఉత్తరు ్వలు జారీ చేసి షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. దీంతో మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో 194 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. 2013వ సంవత ్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మోడల్ స్కూల్స్‌ను ప్రారంభించింది. ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ స్కూల్స్‌ను ఏర్పాటు చేసి ఆంగ్ల మాధ్యమంలో విద్యాభోదన చేసు ్తన్నారు. ఖాళీ పోస్టుల్లో పార్ట్ టైమ్ ఉపాధ్యాయులను నియమించి విద్యాభోదన చేయిస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం దెబ్బతినకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్న నేపధ్యంలో పాఠశాలల్లో ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. ప్రవేశ పరీక్ష నిర్వహించి ఎంపికైన విద్యార్థులను జాయిన్ చేసుకుంటున్నారు. మిగిలిన తరగతుల్లో కూడా ఖాళీ సీట్లకు ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేసి జాయిన్ చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యనందిస్తుండడంతో పదవ తరగతి, ఇంటర్మీడియెట్‌లో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. బాలికలకు హాస్టల్ సౌకర్యం కూడా కల్పించారు. బాలురకు కూడా హాస్టల్ సౌకర్యం కల్పించే విషయమై ప్రభుత్వం యోచిస్తుంది. రాష్ట్రంలోని 194 మోడల్ స్కూల్స్‌లో 2522 పోస్టు గ్రాడ్యుయేట్(పిజిటి) పోస్టులు ఉండగా 1994 మంది పనిచేస్తున్నారు. మిగిలిన పోస్టుల్లో పార్ట్ టైమ్ ఉపాధ్యాయులను నియమించి విద్యాభోదన కొనసాగిస్తున్నారు. అదే విధంగా 1164 ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్(టిజిటి) పోస్టులకు గాను 732 మంది పనిచేస్తున్నారు. మిగిలిన పోస్టుల్లో పార్ట్ టైం టీచర్లను నియమించి విదా ్యభోదన చేయిస్తున్నారు. రాష్ట్రంలో 194 మోడల్ స్కూల్స్‌లో 106 మంది రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ ఉండగా 88 పాఠశాలల్లో పూర్తి అదనపు భాద్యతలు(ఎఫ్‌ఎసి) ప్రిన్సిపాల్స్ ఉన్నారు. ప్రస్తుతం రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ కూడా బదిలీలకు ధరఖాస్తులు చేసుకోనున్నారు. ఎంతో కాలంగా బదిలీలకై ఎదురుచూస్తున్న మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ ప్రభుత్వం విడుదల చేయడంతో వారి సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. ఈ నెల 5న ఖాళీ పోస్టుల వివరాలు ప్రకటించనున్నారు.

ఈ నెల 5 నుండి 7 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలి. ప్రింట్ అవుట్ ప్రతులను ఆయా జిల్లా విద్యాశాఖ అధికారులకు అందజేయాలి. ఈ నెల 8న వెబ్‌సైట్‌లో ఖాళీల తుది జాబితా పెడతారు. 18, 19 తేదీల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. 21 నుండి 23 వరకు బదిలీల జాబితా విడుదల చేస్తారు. 23 నుండి 26 వరకు బదిలీ అయిన ఉపాధ్యాయులు కేటాయించిన పాఠశాలల్లో జాయిన్ కావాలి. నేటి నుండి ధరఖాస్తుల ప్ర క్రియ ప్రారంభం కానున్నందున ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మోడల్ స్కూల్స్‌లో పనిచేసే ఉపాధ్యాయులంతా రెగ్యులర్ ప్రాతిపదికపైనే నియమించబడ్డారు. దూర ప్రాంతాల్లో పనిచేస్తూ దశాబ్ద కాలంగా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వారికి ఊరట కలిగించింది. బదిలీలకు మోక్షం లభించడంతో వారి ఆనందానికి అవధులు లేవు. మరో 20 రోజుల్లో బదిలీల ప్రక్రియ పూర్తి కానున్నందున వారి దీర్ఘకాలిక సమ్మస్య పరిష్కారం కానుంది.

## డీలర్లకు తరుగు బాధలు దూరం

మొదటి పేజీ తరువాయి

అందించాలని నిర్ణయించారు. ఫిబ్రవరిలోనే వేలిముద్ర విధానం ప్రారంభించాల్సి ఉండగా సాంకేతి కారణాలతో వాయిదా వేశారు. ఎట్టకేలకు ఈ ప్రక్రియను ప్రారంభించారు. పౌరసరఫరాల పంపిణీలో జరిగే అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. కార్డుదారులకు పంపిణీ చేసే బియ్యం మాదిరిగానే డీలర్లకు సరఫరా చేయనున్నారు. బయోమెట్రిక్ విధానం అమలు అవుతుండటంతో కార్డుదారులకు పంపిణీ చేసే బియ్యం ఎలక్ట్రానిక్ తూకం యంత్రంపై పెట్టి సరితూగినపుడే రశీదు వస్తుంది. బియ్యం ఏమాత్రం తక్కువగా ఉన్నా వచ్చే అవకాశ ముండదు. ఇది లబ్ధిదారులకు ప్రయోజనకరంగా నిలిచింది. తూకం వేయ కుండానే ఎంఎల్ఎస్ పాయింట్లకు మిల్లుల నుంచి కాంట్రాక్టర్లు లారీల్లో బియ్యాన్ని సరఫరా చేస్తారు. స్టేజ్-1 నుంచి వచ్చిన లారీల్లో బస్తాలను స్టేజ్-2 లారీల్లోకి నేరుగా దిగుమతి చేస్తారు. కాంట్రాక్టర్లు సంచుల్లో నిర్ణీత పరిమాణం కన్నా తక్కువ బియ్యం నింపడం, మండల గోదాములోక్లని కొంత పక్కదారి పడుతుందనే ఆరోపణలు లేకపోలేదు. దీంతో డీలర్లకు తరుగు విషయంపై రేషన్ డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఓ డీలరు హైకోర్టులో పిటిషన్ వేయడంతో కోర్టు సూచనల మేరకు బయోమెట్రిక్ విధానాన్ని పౌరసరఫరాల శాఖ తీసుకొచ్చింది.

### రేషన్ డీలర్‌తోపాటు వారి కుటుంబంలోని ముగ్గురికి...

రేషన్ డీలర్‌తోపాటు వారి కుటుంబంలోని ముగ్గురికి సంబంధించిన వివరాలు యంత్రంలో నమోదు చేస్తారు. వీరిలో ఎవరో ఒక్కరు ఎంఎల్ఎస్ పాయింట్ గోదాముకు వస్తే సరిపోతుంది. లారీల్లో బియ్యం తరలించేందుకు ఆయా ఏరియాల డీలర్లు ఖచ్చితంగా ఒకేసారి ఎంఎల్ఎస్ పాయింట్లకు చేరుకొని తప్పనిసరిగా సంబంధిత కోటాకు వేలిముద్రలు వేయాల్సి ఉంటుంది. అలా జరిగితేనే సకాలంలో ఆయా రూట్లకు వచ్చే లారీల్లో దుకాణాలకు బియ్యం సరఫరా సక్రమంగా సాగుతుందని ఎంఎల్ఎస్ పాయింట్ నిర్వాహకులు తెలిపారు.

# నేరుగా విత్తే వరి

మొదటి పేజీ తరువాయి



నాలుగు నెలల్లో కోతకు వచ్చే మెట్ట వరి సాగు చేపడితే రైతులకు ఆర్థికంగానే కాకుండాఅనేక ఇతర ప్రయోజనాలు కూడా నెరవేరుతాయని నిపుణులు చెబుతున్నారు. సేంద్రియ మెట్ట వరిసాగుపె ైసూర్యాపేట జిల్లా చివ్వెంల మండల గుంజలురు గ్రామంలో ఇటీవల రైతులకు శిక్షణఇవ్వటంతో పాటు క్షేత్రస్థాయిలో సీడ్ డ్రిల్తో విత్తనం వేసి చూపించారు. అంతర్జాతీయ వరి పరిశోధనాసంస్థ (ఐఆర్ఆర్ఐ), సుస్థిర వ్యవసాయ కేంద్రం (సిఎస్ఎ), ఆదర్శ ఎనబావి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ,డా. రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెట్ట వరి సాగుపై రైతులకు శిక్షణ ఇచ్చారు. విరస్వామి ద్వారా సేంద్రియ మెట్ట వరి సాగు తీరుతెన్నుల గురించి ఆయన మాటల్లోనే తెలుసుకుందాం.సేంద్రియ మెట్ట వరి సాగు మేలుసాంప్రదాయ పద్ధతిలో దమ్ముచేసి నాట్లు వేసినీరు నిల్వగట్టడం వలన అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ ఏడాది వర్షాలు మూడువారాలు ఆలస్యం కావడంతో మెట్ట వరి సాగువైపు రైతులు దృష్టిసా రు.వరిసాగు వలన అనేక లాభాలు ఉన్నాయి. అధిక ˊకూలీల ఖర్చు, భూగర్భ జలాల వినియోగంఎక్కువ కావటం, భూమి చౌడుబారడం, మిథైన్‌విషవాయువు విడుదలై వాతావరణం వేడెక్కడంవంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం మెట్ట వరి సాగు.బోర్ల కింద వరి సాగు చేసే రైతులకు మెట్టవరి సాగు అనువైనది. దీర్ఘకాలిక(180 రోజుల) పంట అయిన పత్తి సాగు నచ్చక కొందరురైతులు మెట్ట వరి సాగు చేపడుతున్నారు.స్వల్ప, మధ్యకాలిక (120-140 రోజులు)సన్నరకం వరి రకాలను మెట్ట పొలాల్లో ఆరుతడి పంటగా సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు.? సాధారణ వరి సాగులో భూసారం దెబ్బతినటమే కాకుండా చౌడుబారుతుంది. చౌడు వల్లనీరు నిల్వ ఉండి, కలుపు సమస్య తీవ్రమవుతుంది. సాధారణ వరి సాగుతో పోల్చినప్పుడు నీటి వాడకాన్ని, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి మెట్ట వరి పద్ధతి ఉపకరిస్తుంది.సేంద్రియ పద్ధతులు పాటించి మెట్ట వరి సాగుచేస్తే మరింత ప్రయోజనం.? మెట్ట వరి సాగు వల్ల 60-70% కూలీల ఖర్చుతగ్గుతుంది. నారుమళ్లు పోయటం, నాట్లువేయటం ఉండదు కాబట్టి కూలీల అవసరం,ఖర్చు భారీగా తగ్గుతాయి. మహిళా రైతులు బురదలో నడుము వంచి చేయాల్సిన చాకిరీ తప్పుతుంది. వారి పాదాలు బురదలో నానాల్సిన అవసరం ఉండదు కాబట్టి ఆరోగ్యంగా ఉంటారు.పంట వేరు వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది కాబట్టిపురుగులు, తెగుళ్ల బెడద తక్కువగా ఉంటుంది.నీటిలో నిల్వగట్టే పద్ధతిలో వేరు వ్యవస్థ బలహీనంగా ఉంటుంది కాబట్టి చీడపీడల బెడద కూడాఎక్కువ.? మెట్ట వరి సాగుకు నల్లరేగడి నేలలు అనువుకాదు. ఎర్ర నేలలు లేదా మధ్యస్థ నేలలు అనుకూలం. సేంద్రియ పద్ధతుల్లో సాగుకు దుక్కిలోఎకరానికి 4 క్వింటాళ్ల పశువుల ఎరువు వేసి, అజా? ట్రాక్టరుకు అనుసంధానం చేసిన సీడ్ డ్రిల్తో మెట్ట వరి విత్తుకోవాలిటోబాక్టర్తో విత్తన శుద్ధి చేసి, ఆ తడి ఆరినతర్వాత విత్తుకోవాలి.ఒగిఇ? మెట్ట పద్ధతిలో ట్రాక్టర్కు అనుసంధానం చేసినసీడ్ డ్రిల్ ద్వారా లేదా ఎద్దులతో గొర్రు ద్వారావరుసలుగా వారిని పాడి నేలలో విత్తుకోవాలి.వరుసల మధ్య అడుగు దూరం ఉంటుంది. 8వరుసలు విత్తే పెద్ద సీడ్ డ్రిల్ ద్వారా గంట సేపట్లోనే ఎకరంలో విత్తనం వేసే పనిని పూర్తిచేయొచ్చు. ఎకరానికి 10-15 కిలోల విత్తనం సరిపోతుంది.? దుక్కి, చదును చేసి పొడి మట్టిలో విత్తుకోవాలి.విత్తనం 2 అంగుళాల లోతులో పడాలి. అంతకన్నా లోతులో వేస్తే మొలక శాతం తగ్గుతుంది.విత్తిన తర్వాత 4-5 రోజులు వర్షం పడకపోయినాపర్వాలేదు. మట్టిలో తేమ పూర్తిగా ఆరిపోకుండాచూసుకోవాలి. మరీ అవసరమైతే నీటి తడిఇవ్వాలి.? సేంద్రియ మెట్ట వరిలో 40-45 రోజుల వరకుకలుపు మొలుస్తుంటుంది. సైకిల్ గొర్రు, వీడర్లతోకలుపును అదుపులో ఉంచాలి.

మెట్ట వరి సాగు చేసిన మహిళా రైతునేలల్లో కలుపు నిర్మూలన కష్టం. ఎర్రనేలల్లో కలుపు తీయటం తేలిక.? వర్షాధార వరి సాగులో మట్టిలో॥ తేమ ఆరిపోకుండా చూసుకోవాలి. పంటపాలుపోసుకునే/పొట్ట దశలో వర్షం పడకపోతే విధిగా నీటి తడి ఇవ్వాలి.? సేంద్రియ మెట్ట వరి సాగులోమొదటి నుంచీ ప్రతి 20-25 రోజులకోసారి ద్రవజీవామృతాన్ని కలిపిన 7-15 రోజులో) ఎకరానికి 200 లీటర్లు పిచికారీ చేయాలి.కనీసం 4 సార్లు చల్లాలి. ఇది వీలుకాకపోతే,ప్రతి 20-25 రోజులకోసారి ఎకరానికి 400కిలోల వర్మీ కంపోస్టు చల్లాలి.? కాండం తొలిచే పురుగు, సుడిదోమను కనిపెట్టిఉండాలి. చీడపీడలు కనిపిస్తే సేంద్రియ కషాయాలు చల్లాలి. ఎర్రనేలల్లో మెట్టసాగులో చెదలు సమస్య కూడారావచ్చు. ఎకరానికి రెండులీటర్ల వేపనూనెను 10 కిలోలఇసుకలో కలిపి ఒకసారిచల్లాలి.

నేరుగా విత్తే వరి సాగుకూలీల కొరత రోజురోజుకీ పెరుగుతోంది. దీంతో రైతులకు సాగు కాస్తకష్టతరమౌతోంది. సమయానికి నారు మడులు సిద్ధం అవుతున్నప్పటికీకూలీల కొరత కారణంగా నాట్లు అనుకున్న సమయానికి వేయట్లేదు.దీంతో పంట వెనక్కి జరిగి తీరా వర్షాల పాలవుతోంది. కాబట్టి,వీటన్నింటికీ ప్రత్యామ్నాయంగా దమ్ము చేయకుండా నేరుగా విత్తే వరి"సాగు చేయడం ఉత్తమం. వాతావరణ మార్పులు, రుతుపవనాల తాకిడిసరైన పంథాలో లేకపోవడం, కూలీల కొరత, అధిక కూలీ రేట్లు, పొలందమ్ముకు పెరుగుతున్న ట్రాక్టర్ల కిరాయి, ఇతర పెట్టుబడి ఖర్చులన్నింటికీఈ విధానంతో చెక్ పెట్టొచ్చు. అంతే కాదు, లాభదాయకంగా సాగుచేయవచ్చు.సంప్రదాయ వరిసాగు విధానంలో నారు పెంచటం, నాట్లువేయటం తప్పనిసరి. పొలంలో నాట్లు పడేటప్పటికే ఎకరాకు 8వేలకుపైనే ఖర్చవుతుంది. కానీ, వెదజల్లే విధానం ద్వారా యాజమానే వడ్లనువెద జల్లుతాడు. కాబట్టి, కేవలం విత్తనపు వడ్లకు మాత్రమే ఖర్చవుతుంది.ఫలితంగా రూ.6వేల వరకు ఖర్చు తగ్గించుకోవచ్చు. ఈ విధానాన్నిఏరోబిక్ రైస్ అంటారు. నారు, నాట్లతో పని లేకుండా విత్తనాన్నిపొలంలో సీడ్ డ్రిల్తో నేరుగా వెద పెట్టుకోవచ్చు. విత్తిన 20 రోజులకుమొక్క రెండు మూడు ఆకుల దశలో నీరు పెట్టి, మెట్ట వరిని తిరిగిమాగాణి వరిగా మార్చుకోవచ్చు. వరుసల్లో మొక్కలు ఉంటాయి. కాబట్టి,యాజమాన్యం కూడా సులభంగా ఉంటుం



## రాజాపేటలో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో రాస్తారోకో



**- సీఎం దిష్టిబొమ్మ దగ్ధం**

**- ప్రయత్నాన్ని అడుకున్న బిఆర్ఎస్ బృందం**

**రాజాపేట ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో మంగళవారం రాజాపేట మండల కేంద్రంలోని మహాత్మ గాంధీ చౌరస్తా దగ్గర ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం యత్నం చేయగా బిఆర్ఎస్ నాయకులు ఆక్షేపణ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్‌రెడ్డి పోలీస్ బృందంతో కలిసి సంఘటన స్థలానికి వచ్చి సమస్య తీవ్రతరం కాకుండా చర్యలు తీసుకున్నారు. దిష్టిబొమ్మ దగ్ధం చేయవద్దని, రాస్తారోకో అనుమతి లేదని ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం వద్ద దొడ్డి కొమురయ్య వర్ధంతి

**రాజాపేట ప్రభాతవార్త :** రాజాపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఇతర ఉద్యోగులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కార్మికులకు ఇండ్లు నిర్మించాలి

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు డిమాండ్

నేరేడుచర్లటౌన్ జూలై 4 ప్రభాతవార్త



ఇండ్లు లేని నిరుపేదలైన వ్యవసాయ కార్మికులను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. మంగళవారం ఆయన నేరేడుచర్లలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి తగిన స్థానం కల్పించకుండా కార్పోరేట్ వ్యవసాయాలకు మద్దతు పలుకుతుందని చిన్న సన్నకారు రైతులు కేంద్రంపై పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రైతు పండించిన పంటకు ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతోపాటు పండిన పంటను కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ముఖ్యంగా ఉమ్మడి నేరేడుచర్ల మండలంలో ఉన్న పోడు భూముల రైతులకు భూమి హక్కు పత్రాలు ఇప్పించడంలో తాత్సారం చేస్తున్నారని, వాస్తవ సాగుదారులందరికీ హక్కుపత్రాలు ఇవ్వాలన్నారు. లక్షల మంది రాష్ట్రవ్యాప్తంగా రైతులు హక్కు పత్రాల కోసం ఎదురు చూస్తుంటే కేవలం వందల మందికి మాత్రమే హక్కు పత్రాలు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. వ్యవసాయ కార్మిక కుటుంబాలకు ఉచితవిద్య, ఉచిత వైద్యం అందించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి,పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం సూర్యపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# లాలునాయక్ సేవలు చిరస్మరణీయం

## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట,4జులై,ప్రభాతవార్త:



లాలునాయక్ సేవలు చిరస్మరణీయం అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం చందంపేట మండలం బిల్డింగ్ తండా వద్ద రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రమాతవ్ లాలునాయక్ 3వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ పేదప్రజల పక్షపాతి లాలు నాయక్ అని కొనియాడారు. లాలు నాయక్ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాణావత్ పద్మహన్మనాయక్, మాజి జెడ్పీటిసి రమావత్ పవిత్ర, సర్పంచుల ఫోరం అధ్యక్షుడుదొందుటి మలా రెడ్డి, లోకసాని తిరుపతయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజి ఎంపిపి ఏర్పుల గోవింద్‌యాదవ్, రమావత్ మోహన్‌కృష్ణ,వంకునవత్ బిక్కు, బొల్లు రామకృష్ణ, కేతావత్ శంకర్‌నాయక్, కేతావత్ రవీందర్, వాడిత్య బాలు, బసీర్ దూడ బావోజి, బొడ్డుపల్లి కృష్ణ,కుంభం నరేష్, రమాతవ్ తూలిసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు ప్రత్యక్ష దైవాలు

## -వాసవి వనితా క్లబ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత

నేరేడుచర్లటౌన్ జూలై 4 ప్రభాతవార్త



అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి వైద్యసేవలందిస్తూ ప్రాణాలను పరిరక్షిస్తున్న వైద్యులు ప్రత్యక్ష దైవాలని వాసవి వనితాక్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతలు అన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో వైద్యాధికారి పున్న నాగిని, హోమియోవైద్యాధికారి ఆర్.శృతిలను శాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించిన సందర్భంగా మాట్లాడుతూ కరోనాలాంటి విపత్కర సమయంలో వైద్యులు చేసిన సేవలను ప్రతి ఒక్కరు కొనియాడారనిపేరొ కన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పారేపల్లి అశోక్, తడకమళ్ల పరమేష్‌లు రెండు సీలింగ్ ఫ్యాన్లను విరాళంగా ఇవ్వగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గజ్జల కోటేశ్వరరావు, వని తా క్లబ్ ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, కోశాధికారిగా భాగ్యలక్ష్మి, మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాస రావు, జూలూరి అశోక్, రమేష్, సత్యనారాయణ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

చింతపల్లి,4జులై,ప్రభాతవార్త:



చింతపల్లి మండల పరిధి తిదేడు గ్రామానికి చెందిన మొరుపోజు పెద్ద లక్ష్మిపతి ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడంతో మద్రు పాండురంగారావు వారి కుటుంబాన్ని పరామర్శించి 25కిజిల బియ్యం,వెయ్యి రూపాయలను అందజేశారు. మానవతా ధృక్పదంతో గ్రామంలో ఎవ్వరు పేద వారు చనిపోయినా వారి కుటుంబానికి ఈ విదంగా సహాయం అంద జేస్తున్న పాండురంగారావుని గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్,కాయితి శ్రీనివాస్‌రెడ్డి, గునమోని శ్రీనివాస్‌ముదిరాజ్, సోనగంటి కృష్ణమాచారి, బెక్కం శ్రీను, మొరుపోజు లక్ష్మిపతి, మొరుపోజు భీష్మాచారి, ఉడుత లింగయ్య, నర్సింహ, సత్తయ్య, బొడ్డు వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళలో 44 మంది మహిళలకు పరీక్షలు

నేరేడుచర్లటౌన్ జూలై 4 ప్రభాతవార్త



నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 44 మందికి ప రీక్షలు నిర్వహించారు. 44 మంది మహిళల నుండి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేయగా అవసరమైన 32 మందికి చెందిన రక్త నమూనాలను సూర్యపేటలోని టి హబ్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు పున్న నాగిని, ఆర్.శృతి, వైద్యసిబ్బంది శ్యాంసుందర్‌రెడ్డి, జయమ్మ, సునిత, జగదీశ్వర్, నాగేంద్రమ్మ, రేణుక, మంజుల, గురవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ పారిశుద్ధ్య సిబ్బంది న్యాయమైన కోర్కెలను అమలు చేయాలి

మేళ్ళచెరువు జూలై 4 ప్రభాతవార్త




మండలకేంద్రమైన మేళ్ళచెరువులో మంగళవారం జరిగిన మండలస్థాయి గ్రామపంచాయితీల పారిశుద్ధ్య సిబ్బంది సమావేశంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు, సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ ఈనెల 6వ తేది నుండి గ్రామపంచాయితీల పారిశుద్ధ్య సిబ్బంది సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయితీల సిబ్బంది న్యాయమైన కోరె కలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమ్మెకు స ంబంధించిన వినతిపత్రాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావుకు, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళకు అందజేశారు. సిబ్బంది న్యాయమైన కోర్కెలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో అన్ని గ్రామపంచాయితీల పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# హరిత విప్లవంలోభాగస్వాములు కండి

## .....ఎంపిపి పాండమ్మ

త్రిపురారం,4జులై,ప్రభాతవార్త:



అడవుల పెంపే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితాహారంలో భాగంగా చేపడుతున్న హరితాహారంలో నాటిన మొక్కలను సంరక్షించి హరిత విప్లవంలో భాగస్వాములు కావాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు.9వ విడత హరితాహారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆమె మొక్కలు పంపిణి చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలోని 32గ్రామ పంచాయితీలలో స్థానిక వననర్సరీలో పెంచిన మొక్కలను ఆయా పంచాయితీలలో పంపిణి చేసి పరిశుభ్రత, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న, తదితరులు ఉన్నారు.

# మై హోం ఇండస్ట్రీస్ మహా సిమెంట్‌కు రాష్ట్ర స్థాయి ఎక్సలెంట్ అవార్డు

మేళ్ళచెరువు జూలై 4 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీస్ మహా సిమెంట్ పరిశ్రమకు రాష్ట్ర పరిశ్రమలశాఖ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎక్సలెంట్ అవార్డును ఐటి పరిశ్రమలశాఖ మ ంత్రి కల ్వకుంట్ల తారక రామా రావు చేతుల మీదుగా పరిశ్రమ అధికారులు నారంగ్, గుండా లక్ష్మినారాయణ అందుకున్నారు. ఈ సందర్భంగా పరిశ్రమలో జరిగిన సమావేశంలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటి గ్రామాల అభివృద్ధికి అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న సందర్భంగా మై హోంకు రాష్ట్రస్థాయి ఎక్సలెంట్ అవార్డ్ లభించిందని హర్షం వ్యక్తం చేస్తూ పరి శ్రమల శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. పరిశ్రమ ఉద్యోగులను,కార్మికులను అభినందించి సీ ్వట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ

*గుర్రంపోడ్, జులై 4, ప్రభాతవార్త:*




గుర్రంపోడ్ మండల కేంద్రంలోని చిరు వ్యాపారులకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇరవై మంది చిరు వ్యాపారులకు రూ. వెయ్యి విలువ చేసే గొడుగులు ఫౌండేషన్ చైర్మన్ పాండు రంగారెడ్డి స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాండు రంగారెడ్డి మాట్లా డుతూ చిరువ్యాపారులకు తన ఫౌండేషన్ ఎప్పుడు బాసటగా ఉంటుం దని అన్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ కార్య క్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మునుముందు మరెన్నో సేవ కార్య క్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న వారికి ఫౌడేషన్ ద్వారా నగదును అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్, స్థానిక సర్పంచ్ జానిమియా, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుండెబోయిన కిరణ్ యాదవ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బల్గురి నగేష్ గౌడ్, విద్యా కమిటి చైర్మన్ జాకీ, సర్పంచులు శాగం శ్రవణ్ కుమార్‌రెడ్డి, ప్రభావతి సంజీవ రెడ్డి, నాయకులు బుర్రి రాంరెడ్డి, వజ్జ ప్రసాద్, భాస్కర్, కరీం, నాగార్జున రెడ్డి, గంగయ్య, ఒర్సు కొండలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో గెలుపే లక్ష్యంగా బిజెపి పని చేస్తుంది

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్**

*తిప్పర్తి, జులై 4, ప్రభాతవార్త:*



తెలంగాణలో గెలుపే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆయన మంగళ వారం తిప్పర్తి మండల కేంద్రంలోని మండలంలో ఉన్న బిజెపి కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ కుటుంబం యొక్క నియంతృత్వ పాలన తెలంగాణ నుండి విముక్తి కల్పిం చడం కోసం మేరా భూత్ సబ్సే మజ్బుబూత్ అందులో భాగంగా తిప్పర్తి మండలంలో బూత్ కమిటీలు వేయడం జరిగిందన్నారు. ఈ బూతుల కమిటీలు ఈ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధం అవుతామని అన్నారు. గత నెల రోజులుగా భారత్ ప్రధాని నరేంద్రమోడీ 9 సంవత్సరాల పరిపాలనలో అనేక సంక్షేమ పథకాలు పెట్టారని ఈ పథకాలను ప్రజలలో తెలియజేయడం కొరకు కృషి చేస్తామని అన్నారు. దేశంలో ఇటు రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ డబుల్ ఇంజన్ సర్కారే లక్ష్యంగా పనిచేసేందుకు ఎన్నికలకు సంసిద్ధంగా ఎదుర్కొవడానికి కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుండా వినయ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వంగూరు రవి, మైనం మల్లయ్య, బ్రహ్మచారి, యాదగిరి, మామిడి రాజు, మహేష్, లింగాప్రసాద్, సింగం రవిదాస్, అంకం వెంకటేశ్వర్లు, శివ, శేఖర్, సురేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బిజేపీ నాయకుల బైక్ ర్యాలీ

*మోత్కూరు, ప్రభాతవార్త :*

భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పరిపాలన 9 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జన సంపత్ అభియాన్‌లో భాగంగా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో, మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ బైక్ ర్యాలీ ద్వారా వాడవాడలా ఊరూరా తిరుగుతూ వివరించారు. ఈ కార్యక్రమంలో విస్తారక్ బోనం రామ్‌రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ కొంతం నాగార్జునరెడ్డి, బొట్టు అబ్బయ్య, శ్రీనివాస్, బయ్యని రాజు, పోచం సోమయ్య, దీటి సందీప్, జింకల మల్లయ్య, అండం సుధాకర్‌రెడ్డి, మామిడాల యాకేష్, పంజాల శ్రీను, కొప్పుల మధు, బిరుదు శ్రీను, ఎడ్ల రాము, మిరియాల సతీష్, నర్సింగ్ మహేష్, బాల నర్సయ్య, బండ నరసింహా, నోముల వెంకన్న, దయాకర్‌రెడ్డి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబ భవాని లిఫ్టుతో నేరేడుగొమ్ము మండలం సస్యశ్యామలం





*చందంపేట, 4జులై, ప్రభాతవార్త:*

అంబ భవాని లిఫ్టుతో నేరేడుగొమ్ము మండలం సస్యశ్యామలం కావడం జరుగుతుందని దేవర కొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మన ఊరు మన ప్రభుత్వం, మన పథకాలు కార్యక్రమంలో భాగంగా నేరేడుగొమ్ము మండలం పడమటి తండాలో రూ.20లక్షల సిసిరోడ్డు పనులు, రూ.20లక్షలతో గ్రామపంచాయితీ భవనం, రూ.2.73కోట్లతో బిటిరోడ్డు పనులకు, చర్ల తండాలో రూ.20లక్షలతో సిసిరోడ్లు, రూ.84లక్షలతో బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా గ్రామాలలోఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 184.56కోట్లతో అంబభవాని లిఫ్టు పనులు జరుగుతున్నాయని తెలిపారు. నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నా సిఎం కెసిఆర్‌తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అని అన్నారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు అన్ని మతాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తూ సమైఖ్యతా భావాన్ని చాటుతున్నాని పేర్కొన్నారు. పేద సంక్షేమంకోసం అనేక పథకాలు అమలుచేస్తుందని, గ్రామాలలో నివసిస్తున్న ప్రజల సంక్షేమానికి సిఎం కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్నారని వివరించారు. రైతుబంధు, రైతుభీమా, కళ్యాణ లక్ష్మి, 24గంటల ఉచిత కరెంటుతో పాటు పంచాయితీల పరిధిలో అంతర్గత రహదారులు, సౌకర్యాలకోసం కోట్లాది రూపాయలు ఇచ్చి ముఖ్యమంత్రి పల్లెల్లో జీవన ప్రమాణాలు పెంచారని కొనియాడారు. దేశ ప్రజలు, మేధావులు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. అనంతరం మన ఊరు మన ప్రభుత్వం, మన పథకాలు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నేరేడుగొమ్ము మండలం కేతేపల్లి గ్రామంలో రూ.1.54కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాన చేశారు. రూ.1.17 కోట్లతో బిటిరోడ్లకు, రూ.25లక్షలతో సిసిరోడ్ల పనులకు ఆయన శంకుస్థాన చేశారు. అదేవిదంగా రూ.12.60 లక్షల వ్యయంతో నిర్మించిన శ్మసానవాటికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన పలు పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాణవత్ పద్మ హన్మనాయక్, జెడ్‌పిటిసి కేతావత్ బాలు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోకసాని తిరుపతయ్య, పిఏసిఎస్ చైర్మన్ ముక్కమల బాలయ్య, సర్పంచులు కేతావత్ గణేష్, మునవత్ కౌసల్య, స్థానిక ఎంపిటిసి లావుడ్య రమేష్, వైస్ ఎంపిపి ఆరెకంటి ముత్యాలమ్మ రాములు, మండల ప్రధాన కార్యదర్శి కేతావత్ రవీందర్, బైరెడ్డి కొండల్‌రెడ్డి, మాజి మార్కెట్ డైరెక్టర్ వాడిత్య బాలు, పల్స వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ, బాణావత్ భారత్‌కుమార్, కుంభం నరేష్‌గౌడ్, బషీర్, దూడ బావోజి, చెన్న నాయక్, వెంకటయ్య, సాయన్న, హన్య, ఎంపిడివో ఝాన్సీ లక్ష్మిబాయ్, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**.... సమ్మె పోస్టర్ ఆవిష్కరణ**

**...సిఐటియు**




*చండూరు రూరల్, 4జులై, ప్రభాతవార్త:*

గ్రామ పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా నాయకులు మొగుదాల వెంకటేశం, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు. మంగళవారం చండూరు మండల పరిధిలోని కారోబార్ దోనిపాముల గ్రామంలో గ్రామ పంచాయితీ నిరవధిక సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. గ్రామపంచాయితీ కార్మికులకు, మరణించిన కుటుంబా నికి 10లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని, గ్రామపంచాయితీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలను అమలు చేయాలని వారు అన్నారు. పిఆర్‌సిలో నిర్ణయించిన కనీస వేతనం 19వేలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల6వ తేదీన రాష్ట్ర కమిటి పిలుపుమేరకు గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెలోకి వెళుతు న్నామన్నారు. ఆయా గ్రామపంచాయితీ కార్మికులు సమ్మె కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి శంకర్, వెంకటాచారి, కృష్ణయ్య, భిక్షమయ్య, వెంకులు, వెంకన్న, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిచందు సంతాప సభకు తరలిరావాలి

*హాలియా, ప్రభాతవార్త. జూలై 4:*



ఈనెల 9వ తేదీన హైదరాబాద్‌లోని జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగే తెలంగాణ గాయకుడు, గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మన్ దివంగత నేత సాయిచంద్ సంతాప సబకు అధిక సంఖ్యలో తరలిరావాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సంతాప సభకు నాగార్జున సాగర్ నియోజకవర్గ నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ అడెపు రామ లింగయ్య, మడుగపు వెంకటేశ్వర్లు, పోతుగంటి తిరుమల్, మధు బాబు, తుడుం అంజయ్య, బుర్రి మొగులయ్య, తుడుం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మస్జీద్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

*హాలియా, ప్రభాతవార్త. జూలై 4:*



హాలియా మున్సిపాలిటీలోని సాగర్ రోడ్డులో గల మస్జీద్ డ్రైనేజీ నీరు వెళ్లే మార్గంలో చెత్తా చెదారం పెరుకుపోయి నీరు వెళ్లడం లేదని సమస్యను పరిష్కరించాలని మస్జీద్ కమిటీ సభ్యులు మున్సిపాలిటీ కమీషనర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. డ్రైనేజీలో మట్టి, చెత్తా చెదారం పెరుకుపోయి నీరు, బైటికి వెళ్లే మార్గం లేక నీరు అక్కడే అగిందని ఈసమస్యతో మస్జీద్ వారు, చుట్టు పక్కల నివాసం ఉంటున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వెంటనే సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో కోరారు. వినతి పతర్రం అందజేసిన వారిలో మస్జీద్ కమిటీ అధ్యక్షులు అన్వ రుద్దీన్, మాజీ మండల కోఅప్షన్ సభ్యులు ఫకృద్దీన్, ముస్లీ పెద్దలు ఖాదర్ సాబ్, జాహెద్, ఖాసీం, అసీఫ్, మైను, రఫీ, నజీర్, లతీఫ్ తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు మేధోశక్తి పెంపొందించడం కోసం చేయూత





## జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి

*తిప్పర్తి, జులై 4, ప్రభాతవార్త:*

అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం లోపం నివారించుటకు ప్రభుత్వం అహర్నిశలుగా కృషి చేస్తుందని నల్లగొండ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో తిప్పర్తి గ్రామపంచాయితీ క్లస్టర్‌కు సంబంధించిన 22 అంగన్వాడీ కేంద్రాల్లోని 230 చిన్నారులకు జెడ్పిటిసి రామ్‌రెడ్డి తన సొంత నిధులు రూ. 50వేలుతో విద్యార్థుల మేధో శక్తి పెంపొందించే పుస్తక సామాగ్రిని మంగళవారం అందజేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం ఆవరణంలో టీచర్లతో కలిసి చెట్లు నాటారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ చిన్నారులలో పౌష్టికాహారం లోపం నివారించుటకు గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందని చిన్నారి పుట్టినప్పటి నుండి తల్లికి బిడ్డకు కూడా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందని అంగన్వాడీ కార్యకర్తలకు బాధ్యతాయుతంగా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తల్లులకు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు అక్షరభ్యాసంతో పాటు మాటలు చిన్నారులలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించే శిక్షణలను కార్యకర్తలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా తన సొంత నిధులు రూ. 50వేలతో చిన్నారులకు పుస్తక పఠన సామాగ్రి అందించడంతో అంగన్వాడీ కార్యకర్తలు జెడ్పిటిసిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, అంగన్వాడీ సూపర్వైజర్ సునీత, మాజీ సర్పంచ్ జాకిటి మోష, శ్రీనివాస్, నాగరాజు, ఎండి బాబర్, అంగన్వాడీ కార్యకర్తలు జానమ్మ, పర్వీన్ సుల్తానా, మమత, నాగమణి, రజిత, శ్రీదేవి, జయమ్మ, భవాని, సావిత్రమ్మ, పద్మ, విమల, భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి రంగా జయంతి

*మునగాల, జూలై 4 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో వంగవీటి రంగా యూత్ అధ్యక్షుడు పసుపులేటి గోపి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వంగవీటి రంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎంపిటిసి కాసర్ల కల్పన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాసర్ల కోటేశ్వరరావులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్‌రంగా అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కుందూరు అప్పారావు, పర మాత్ములు మధు, కాసర్ల రాజేష్, కుందూరు వెంకటరామనర స్వయ్య, కుందూరు సీతారామయ్య, తాటికొండ సురేష్, కాసర్ల వెంకన్న, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహనరంగా ఆశయాలను సాధించాలి

*కోదాడ రూరల్, జూలై 4 ప్రభాతవార్త*

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం పేదల అభ్యున్నతి కొరకు కృషి చేసిన వంగవీటి మోహన్‌రంగ ఆశయాలను యువత సాధించాలని ఎంపిటిసి శంకరశెట్టి కోటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో వంగవీటి రంగా మి త్రమండలి ఆధ ర్వ్యంలో జరిగిన వంగవీటి రంగా 76వ జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, కర్షక, అణగారిన, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కొరకు నిరంతరం పోరాడిన మంచి మనసు ఉన్న నేత వంగవీటి రంగా అని ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా కాపు జాతి ఐక్యత కొరకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కాపు కులం పెద్ద నాయకుడిగా ఎదిగి రాష్ట్ర స్థాయిలో కాపు కులానికి పేరు తెచ్చారని పేర్కొన్నారు. అనంతరం ఆయన జయంతి సందర్భంగా 50 కెజిల భారీ కేక్‌ను కట్ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారితో పాటు సినీ నటుడు ఎస్వీ రంగారావు జయంతిని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పార



సీతయ్య, తోట శ్రీను, పొట్టా జగన్, వీరయ్య, బుజ్జి, చాప గోవింద్, నవీన్, చందు, సాయి, జగదీష్, ఆకుల ఉపేందర్, మిర్యాల నాగేశ్వరరావు, సూర్యకళ, గోపి, వెంకటేశ్వర్లు, సత్యం, నరసింహారావు, ప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీత బొమ్మల వెంకన్నను పరామర్శించిన శశిధర్‌రెడ్డి

*కోదాడ రూరల్, జూలై 4 ప్రభాతవార్త*



ప్రముఖ ఫోటోగ్రాఫర్, జాతీయ అవార్డు గ్రహీత బొమ్మల వెంకన్న కంటి శస్త్రచికిత్స చేయించుకున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి మంగళవారం ఆయన ఆఫీస్‌కు వెళ్లి బొమ్మల వెంకన్నను పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలను తెలుసు కుని ముచ్చటించారు. అనంతరం వివిధ దేశాల్లో జరిగిన ఫోటో ఎగ్జిబిషన్ లలో పాల్గొన్న బొమ్మల వెంకన్నను అభినందించారు. భారతదేశ ఖ్యాతిని వివిధ దేశాలకు వ్యాపింపజేసిన కోదాడ వాసిగా బొమ్మల వెంకన్న పేరు చిర స్థాయిగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయ కులు రాయపూడి వెంకటనారాయణ, అనంతగిరి, చిలుకూరు జడ్పీ టీసిలు కొణత ం ఉమా శ్రీనివాసరెడ్డి, బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, యువసేన నాయకులు దున్న ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

*కోదాడ టౌన్, జూలై 4 ప్రభాతవార్త*



పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సమస్యల పరిష్కారం కోసం కోదాడ సబ్ ట్రెజరీ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి అనంతరం ఎస్‌టీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీన పెన్షన్ చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. నూతన పిఆర్‌సిని ప్రకటించి 30 శాతం ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈహెచ్ఎస్ స్కీం కింద అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించా లన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు ఆర్‌టిసి టిక్కెట్‌లో 50 శాతం రాయితీ కల్పించాలన్నారు. పెన్షనర్లకు ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు. ఈ కార్య క్రమంలో మల్లెబోయిన శివరామయ్య, తమ్మనబోయిన వీరబాబు, అనంతా రపు కృష్ణయ్య, శేఖర్, రామ్మూర్తి, భూపాల్‌రెడ్డి, అంజయ్య, ఆశీర్వాదం, నాగేశ ్వరరావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా ఉంటా : శశిధర్‌రెడ్డి


*కోదాడ రూరల్, జూలై 4 ప్రభాతవార్త*

కారి ్మకులకు అండగా ఉంటూ కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని బిఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 25వ వార్డు పరిధిలోని భవన నిర్మాణ కార్మికుడు దేవర్ల నవీన్‌కుమార్‌కు ప్రమాదవశాత్తు గాయాలు కావడంతో తన నివాసానికి వెళ్లి నవీన్‌కుమార్‌ను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత ్వం కార్మికుల పక్షపాతి అని, కోదాడ నియోజకవర్గ పరిధిలోని కార్మికులందరికీ అండగా ఉంటానని తెలిపారు. నవీన్‌కుమార్‌ను పరామర్శించిన వారిలో అనంతగిరి, చిలుకూరు జడ్పీటీసిలు కొణత ం ఉమా శ్రీనివాసరెడ్డి, బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, స్థానిక నాయకులు, కార్మికులు అనిల్‌కుమార్, వనపర్తి నాగేశ్వరరావు, ఉప్పతల అంజయ్య, నారాయణ, శ్రీను, జానీ, వేముల రమేష్, ఇటుకల రాంబాబు, గుంజ పవన్, బత్తుల గోపాలకృష్ణ, మును కుంట్ల రాము తదితరులు ఉన్నారు.



# ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

*నడిగూడెం, జూలై 4 ప్రభాతవార్త*



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 77వ వర ్ధంతిని మంగళవారం మండలంలోని వల్లాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సీపీఎం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సాయుధ రైతాంగ పోరాటంలో ఆయన నిర్వహించిన పాత్ర ఎనలేనిదన్నారు. రైతుల పక్షాన నిలబడి పోరు సాగించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు ఎస్‌కె సయ్యద్ హుస్సేన్, అనీఫ్, వెంకటాచారి, నాగేంద్రచారి, ఉపే ంద్రచారి, నాగలక్ష్మి, జానమ్మ, కళావతి, రాధిక, హరీషా చారి తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ఆశయాలను భావితరాలకు తెలిసేలా చేద్దాం ..

మునుగోడు జూలై 4 (ప్రభాతవార్త

భూమి కోసం భుక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమరయ్య ఆశయాలు భావితరాలకు తెలిసేలా ముందుకు తీసుకెళ్లాలని సిపిఐ జిల్లా కార్య దర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం మండలకేం ద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతిని నిర్వహించి ఆయన చిత్రపటా నికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ నైజాం తొత్తులైన విష్ణురు రామచంద్రారెడ్డి దోపిడి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య అమరత్వం తెలంగాణ విముక్తికి నాంది పలికిందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో లక్షలాది ఎకరాల భూమిని



పేద ప్రజలకు పంపిణీ చేశారన్నారు. భూస్వా ములను, దేశ్‌ముఖ్‌లను గ్రామాల నుడి తరిమి కొట్టడం జరిగిందన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఆర్థిక అస మానతలకు వ్యతిరేకంగా, దోపిడి వర్గాలకు వ్యతి రేకంగా బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ప్రజలకు పిలుపునిచా చ్చరు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొలుగూరి నర్సింహా, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుంజ రామచంద్రం, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపాటి వెంకటేశ్వర్లు, ఏఐటి యుసి మండల అధ్యక్షులు దుబ్బ వెంకన్న, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బండారు శంకర్, మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాష్, కొండ అంజయ్య, బండారి శ్రీను, బజారీ హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులుచిరంజీవి, మార్కెట్ హమాలీ కార్మికులు బి.లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ సిబ్బందికి వేతనాలు పెంచాలి

మఠంపల్లి జూలై 4 (ప్రభాతవార్త

ఎన్నో సంవత్సరాలుగా గ్రామ పంచాయితీలలో కాంట్రాక్ట్ పద్దతిలో పని చేస్తున్న సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని, జివో నెం.60 ప్రకారం వేతనాలు పెంచాలని మంగళవారం మండలవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయి తీలలో పని చేస్తున్న సిబ్బంది ఎంపిడివో కార్యాలయంలో సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను ఆధ్వర్యంలోకార్యాలయ అధికారికి పల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లా డుతూ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన ప్పటికీ గ్రామ పంచాయితీ సిబ్బంది సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన 500 మంది జనాభాకు ఒక కార్మికుడిని నియమించి పనులు చేయిస్తున్నా న్నరని, ప్రతి సంవత్సరం జనాభా పెరుగుతుందని దీంతో ప్రతి గ్రామపంచాయితీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా కార్మికులను నియమించాలని, అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని అదనంగా గ్రామపంచాయితీలలో పని చేస్తున్న



కార్మికులను పంచాయితీ కార్మికులుగా గుర్తించి అందరికీ సమానం గా వేతనాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయితీ సిఐటియు మండల అధ్యక్ష కార్య దర్శులు ఇంటి రవి, ఎన్.మైసయ్య, గ్రామ పంచాయితీ సిబ్బంది ఎం.సైదులు, మంగ, దావద్, గురవారెడ్డి, నర్సి oహారెడ్డి, దేవదానం, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే కస్తూరి ఫౌండేషన్ ధ్యేయం

మునుగోడు జూలై 4 (ప్రభాతవార్త

తరగతి గదిలోని విద్యార్థుల చేతిలో దేశ భవిష్యత్ నిర్మాణం ఉంటుందని కస్తూరి ఫౌండేషన్ సభ్యులు వీరమల్ల సురేష్‌గౌడ్ అన్నారు. మండలపరిధిలోని కొంపెల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు మంగళవారం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో నోటు బుక్ స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ విద్యారంగాన్ని సేవారంగంగా ఎంచుకొని కస్తూరి ఫౌండేషన్ ద్వారా 2017 సంవత్సరం నుండి పని చేస్తుందని తెలిపారు. మన ఊరు మన బడి మన బాధ్యత అనే నినాదంతో పేదవాడు చదువుకు చేరువ కాకపోతే చదువే పేదవాడి చెంతకు చేరాలని స్వామి వివేకానంద



ప్రబోదాలను స్ఫూర్తి గా తీసుకొని ఫౌండేషన్ ద్వారా సేవలంది స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వీరమల్ల సురేష్ గౌడ్, పిన్ని ఒటి నరేందర్‌రెడ్డి, సమ్మిడి నవీన్‌రెడ్డి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు యాదగిరి, యువకులు మొగుదాల ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి బిజెపి కార్యక్రమం

మఠంపల్లి జూలై 4 (ప్రభాతవార్త



ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలో బిజెపి శ్రేణులు బైక్ ర్యాలీ కార్య క్రమాన్ని నిర్వహిం చారు. మహజన్ సంపర్ క్ యోజనలో భాగంగా పార్టీ మండల అధ్యక్షుడు దుండిగాల ఎల్లయ్య ఆధ్వ ర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరి పాలనలో భాగంగా ఇంటింటా బిజెపి కార్యక్రమం నిర్వహి ంచడం జరిగింది. హుజూర్‌నగర్ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, విస్తారక్ తాడ్వాయి నాగరామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పతల పుల్లయ్య కే ంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివర్తి గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపిపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీపీఎం నాయకుల సంతాపం

నడిగూడెం, జూలై 4 (ప్రభాతవార్త

మండలంలోని బృందా వనపురం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు మామిడి నాగయ్య మృతి పట్ల మండల సీపీఎం నాయకులు మంగళ వారం సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరా మర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన పార్థీవదేహంపై పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల సీపీఎం కార్యదర్శి బెల్ల ంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ పేద ప్రజల



పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి నాగయ్య ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన మృతి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, నాయకులు కొరట్ల శ్రీనివాస్, వెంకటనారాయణ, వీరస్వామి, రాంబాబు, వేలాద్రి, వెంకన్న, సాలయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## - మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 4 (ప్రభాతవార్త



ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బిఆర్ఎస్ ప్రభుత్వం బలోపేతం చేసిందని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అందజేసిన ఉచిత నోట్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత నోటు పుస్తకాలు అందజేయడం అభినందనీయమన్నారు. విద్యార్థు లు నోటు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్ దొంగరి మంగమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెల ఉదయశ్రీ, ఉపా ధ్యాయులు శ్రీనివాస్, మాతంగి ప్రభాకర్‌రావు, ఉపేందర్, దీనారాణి, శేషగిరి, సుజాత, అన్వేష, వసంతరావు, అశోక్‌కుమార్, మునీ స్బేగం, నాగేశ్వర రావు, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొనా న్నరు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనం వెంటనే అమలు చేయాలి

మునగాల, జూలై 4 (ప్రభాతవార్త



మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనం వెంటనే అమలు చేసి కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులను కలిసి వారితో మాట్లాడుతూ ఈ నెల 10, 11, 12 తేదీలలో మండలాల ముందు జరుగు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. భోజన ఏజెన్సీ కార్మి కులకు ప్రభుత్వం కేరళ ప్రభుత్వం ఇస్తున్న మాదిరిగా రూ. 600 వేతనం రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికులకు అమలు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెను బిల్లులను పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పీఎఫ్, ఇన్స్యూరెన్స్, ఐడి కార్డులను ఇవ్వాలన్నారు.

# సాగర్ హరిత హోటళ్లను ఆకస్మిక తనిఖీ చేసిన తెలంగాణ టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్

నాగార్జున సాగర్, జూలై 4, (ప్రభాతవార్త:

నాగార్జున సాగర్‌లోని తెలంగాణ టూరిజం హరిత హోటళ్లను తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హరిత హోటల్‌కి వచ్చే పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఏ అవసరం ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. తెలంగాణ టూరిజం హరిత హోటళ్ల అభివృద్ధికై ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ హరిత విజయ్ విహార్ మేనేజర్ ఎల్ల స్వామికి సిబ్బందికి భరోసా ఇచ్చారు.



# అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

### 24 కిలోల గంజాయి పట్టివేత

*బీబీనగర్, జూలై 4 (ప్రభాతవార్త)*

ములుగు నుంచి జహీరాబాద్‌కు అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని కొండమడుగు గ్రామ మెట్టు వద్ద మంగళవారం అరెస్టు చేసి భారీ ఎత్తున 24 కిలోల గంజాయిని స్వాధీనపర్చుకున్నట్లు ఎస్ఐ యుగేందర్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ టౌన్ మహేంద్రా కాలనీలో నివాసం ఉంటున్న సంతోష రాథోడ్ వృత్తి రిత్యా కారు డ్రైవర్. ఇతను సులభంగా డబ్బు సంపాదించాలన్న ఆలోచనతో గంజాయి సేకరించి శేషారావు, ప్రకాష్‌కు విక్రయించేందుకు గణేష్ రాథోడ్ అనే వ్యక్తి వద్ద టిఎస్ 09 ఈబి 0664 అనే హోండా అమేజ్ కారును రూ.25 వేలకు అద్దెకు తీసుకుని దానిలో ఇనుప పెట్టెను అమర్చుకున్నాడు. ములుగులో ఉన్న సత్యనారాయణ వద్ద కిలో రూ.3500ల చొప్పున 24 కిలోల గంజాయిని కొనుగోలు చేసి తన కారు డిక్కీలో పెట్టుకుని శేషారావు, ప్రకాష్ లకు విక్రయించేందుకు ములుగు నుంచి హైదరాబాద్ వైపు బయలుదేరాడు. జాతీయ రహదారి 163పై గల కొండమడుగు మెట్టు వద్ద బీబీనగర్ పోలీసులు అతన్ని అదుపులోకి పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 24 కిలోల గంజాయి, రియల్ మీ సెల్ ఫోన్, హోండా అమేజ్ కారును స్వాధీనం చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు సాగిస్తున్నట్లు ఎస్ఐ యుగేందర్ తెలిపారు. ఇదిలా ఉండగా శేషారావు, ప్రకాష్‌లు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

*బీబీనగర్, జూలై 4 (ప్రభాతవార్త)*



బీబీనగర్ మండలంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కురుమ సంఘం నాయకులు గుండెబోయిన అయోధ్య మాట్లాడుతూ తెలంగాణ భూస్వామ్య పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. కొమురయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమన్నారు. కొమురయ్య విగ్రహ కమిటీ చైర్మన్ సోము రమేష్ కురుమ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో గౌరవ అధ్యక్షులు సోము గోపాల్, ఉపాధ్యక్షులు కడెం శేఖర్, మంగ అశోక్, ప్రధాన కార్యదర్శి గూడె శ్రీశైలం, ఎఎంసి డైరెక్టర్ బీర ఐలయ్య, సోము ముత్యాలు, పెరబోయిన లక్ష్మీనారాయణ, సర్పంచు రమేష్, పద్మ శ్రీశైలం, మీరల మైసయ్య, మండల కో-ఆప్షన్ సభ్యులు అక్బర్, జంగయ్య, కాటం గోపాల్, దేవేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : మాజీ ఎంపి బూర

*చౌటుప్పల్, జూలై 4 (ప్రభాతవార్త)*



రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్ అన్నారు. బిజెపి మున్సిపాలిటీ, మండల కమిటీల ఆధ్వర్యంలో మేరా భూత్ సబ్‌సే మజా బూత్ ముగింపు సమావేశం మంగళవారం చౌటుప్పల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ బలోపేతం, మోడీ సంక్షేమ పథకాలపై ప్రతి కార్యకర్త నిత్యం ఒక గంట సమయం కేటాయించి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, అసెంబ్లీ కన్వీనర్ దూదల భిక్షం, రామనగోని శంకరయ్య, శ్రీధర్‌బాబు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, గోవర్ధన్‌రెడ్డి, ఆలె చిరంజీవి, సుధాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రంజిత్, కృష్ణ, కడారి కల్పన, తడక సురేఖ, రాదారపు సత్తయ్య, వనం ధనుంజయ్య, సత్యనారాయణ, మల్లికార్జున్‌రెడ్డి, రంగయ్య, పాండు, రవీందర్, దశరథ, రాజశేఖర్ తదితరులున్నారు.

## మన ఊరు-మన బడి పనుల పరిశీలన

*బీబీనగర్, జూలై 4 (ప్రభాతవార్త)*



బీబీనగర్ మండలం ముగ్దంపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు, మన బడి కింద చేపడుతున్న పనులను ఎంపిపి యర్కల సుదాకర్ గౌడ్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. వేగవంతంగా పనులు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురయ్య వర్ధంతి వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 4 (ప్రభాతవార్త)*



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి వేడుకలను కురుమ యువ చైతన్య సమితి మండల కమిటీ అధ్యక్షులు మంగ మల్లేశం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నర్రి వెంకన్న, కోడూరి అశోక్, మంగ పర్వతాలు, బర్ల నర్సింహ, విగ్రహ దాత నర్రి లింగం, చేరుకుపల్లి బీరయ్య, ఎంపిటిసి నర్రి పావని నర్సింహ తదితరులున్నారు.

## సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 4 (ప్రభాతవార్త)*



యాదాద్రి భువనగిరి జిల్లా అల్లందేవిచెర్వు గ్రామ పరిధిలోని నాగావారిగూడెంకు రూ.1.30 కోట్లతో బిటి రోడ్డు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సిఎం కేసిఆర్, మంత్రులు దయాకర్‌రావు, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిల చిత్ర పటాలకు మంగళవారం సర్పంచు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముక్కర్ల స్వామి, బొచ్చు అంజయ్య, సుర్వి లింగస్వామి, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## రాజాపేట గ్రామీణ వైద్యులకు జర్నలిస్టుల ఘన సత్కారం

*రాజాపేట (ప్రభాతవార్త):*

పేదలకు, ప్రజలకు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు, వైద్యసాయం అందిస్తున్న రాజాపేటలోని గ్రామీణ వైద్యులకు, వారికి సహకరిస్తున్న మెడికల్ షాప్ యజమానులకు డాక్టర్స్ డే సందర్భంగా రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో సత్కరించారు. చేనేత శాలువాతో సత్కరించి యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. రాజాపేట పట్టణంలోని గ్రామీణ వైద్యులు డాక్టర్ చింతల రవీందర్, బోగ దివాకర్, ఠాగూర్ కిషన్‌సింగ్, భోగ జ్ఞానేందర్, సకినాల లక్ష్మణ్, శ్రీనివాసులు, చెడదీపు సురేష్, పొన్న రాజు, ఆంజనేయులు, బొడ్డు లక్ష్మణ్, చిన్నం చంద్రశేఖర్, మెడికల్ షాప్‌లకు చెందిన నగునూరు సోమయ్య, బెజగం శ్రీనివాసులను రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ చేనేత శాలువ, యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి లడ్డు ప్రసాదం అందజేసి సత్కరించారు. ఇంతకుముందు జిల్లా అధ్యక్షులు డాక్టర్ చెన్న కృష్ణయ్య, డాక్టర్ పిష్కె నర్సింగరావు, బొడ్డు కృష్ణ, పెండెం రవీందర్‌లను సత్కరించారు. ఈ సందర్భంగా వారందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం సత్కరించి అభినందిస్తున్న జర్నలిస్టుల ఫోరంకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

## కిషన్‌రెడ్డి, ఈటెల నియామకం పట్ల హర్షం

*అనంతగిరి, జూలై 4 (ప్రభాతవార్త)*

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా గంగాపురం కిషన్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షులుగా నియమిస్తూ బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కోదాడ అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కనగాల నారాయణ ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన ప్రధాని మోదీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్రంలో పార్టీని పరుగులు పెట్టించిన మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## యువ ఉత్సవ్ పోస్టర్స్ ఆవిష్కరణ

*సూర్యాపేట,జూలై 04, (ప్రభాతవార్త):*

నెహ్రూ యువ కేంద్ర నల్లగొండ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఫీ స్పోర్ట్స్ వారు ఈ నెల 12 వ తేదీన సూర్యాపేట పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో నిర్వహిస్తున్న యువ ఉత్సవ్ కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఈ ఉత్సవ్ కార్యక్రమంలో డ్రాయింగ్, వ్యాసరచన, మొబైల్ ఫోటో గ్రాఫీ, వకృత్వ పోటీలు, సాంస్కృతిక పోటీలు, నిర్వహిస్తారు. గెలుపొందిన వారికి మొదటి, రెండవ, మూడవ, క్యాష్ ప్రైజ్ ఇవ్వబడును. మరియు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడును. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర యూత్ అధికారి ప్రవీణ్ సింగ్, కొండా నాయక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*అనంతగిరి, జూలై 4 (ప్రభాతవార్త)*



గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మె పోస్టర్లను మంగళవారం సిఐటియు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పిఆర్‌సిలో నిర్ణయించినవ బేసిక్ ప్రకారం పంచాయితీ సిబ్బందికి రూ. 19500 చెల్లించాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో సోమపంగు రాధాకృష్ణ, గ్రామపంచాయితీ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మైసమ్మ ఆలయ బోనాల మహోత్సవ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

*చౌటుప్పల్, జూలై 4 (ప్రభాతవార్త)*




చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో జాతీయ రహదారిపై వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో బోనాల మహోత్సవాల సందర్భంగా రూపొందించిన వాల్ పోస్టర్లను మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డి, సర్పంచు వెలువర్తి యాదగిరి, ఎంపిటిసి చిట్టంపల్లి శ్రీనివాస్‌రావు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎస్.మోహన్‌బాబు, ఉప సర్పంచు మల్కాజిగిరి కృష్ణ, మల్కాజిగిరి బాబు, సుంకరి రమేష్, బొర్ర జంగారెడ్డి, చిట్టంపల్లి చంద్రశేఖర్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సత్తిరెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులున్నారు.

# బీపీ, షుగర్‌తో ఇబ్బంది పెడుతున్న అనారోగ్య సమస్యలు

## జిల్లాలో వేల మందినిపట్టిపీడిస్తున్న రక్తపోటు, మధుమేహంఎన్సీడీ సర్వేలో వెలుగుచూసినవాస్తవాలు

### బాధితుల్లో యువకులే అధికం

### సరైన జాగ్రత్తలు తీసుకోవాలనివైద్యాధికారుల సూచన



సూర్యాపేట,జులై 04, ప్రభాతవార్త: జిల్లాలోని వేలాది మందినిబీపీ, షుగర్ సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నాన్ కమ్యూనికేబుల్ డీసీజెస్ (ఎన్సీడీ) సర్వేలో ఈ విషయాలువెలుగుచూశాయి. రక్త పోటుతో బాధపడుతున్నవారిలో ఎక్కువ శాతం మంది 30నుంచి 50 ఏళ్లలోపు వారే కావడం ఆందోళన కలిగిస్తోంది. వీరిలోఎక్కువ శాతం మందికి రక్తపోటు నియంత్రణలోఉండటం లేదు. జిల్లా జనాభాలో సుమారు 15 శాతం మంది బ్లడ్‌ప్రెషర్తో బాధపడుతున్నట్లు తేలింది. వీరి ఆరోగ్య పరిస్థితి పలు సందర్భాల్లో ఇబ్బందికరంగా మారుతోంది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినాగుండె సంబంధిత వ్యాధుల బారిన పడటంతో పాటు ప్రాణాంతకంగా మారవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. డయాబెటీస్ (షుగర్) తోనూ అనేక మంది అవస్థలు పడుతున్నట్లు సర్వేలో తేలింది.జిల్లాలోని సుమారు 10శాతం మందికిపైగా షుగర్‌రోగులు ఉన్నట్లు తెలుస్తోంది. చాలా మందితమకుషుగర్ ఉందనే విషయాన్ని బయటకు చెప్పడంలేదని వైద్యులు చెబుతున్నారు. టెస్టుల కోసం వెళ్తేఇతరులకు తెలుస్తుందనే భయంతోనూ పరీక్షలుచేయించుకోవడం లేదని పేర్కొంటున్నారు. మరికొందరు తమకు షుగర్ ఉన్నట్లు తెలిసినా కుటుంబసభ్యులకు సైతం చెప్పడం లేదని సమాచారం.ప్రతినెలా మందుల పంపిణీజిల్లాలో వైద్యారోగ్య శాఖ అధికారులు చేపట్టిన ఎన్‌సీడీ సర్వే ప్రకారం మొత్తం 50000 మంది రక్తపోటును ఎదుర్కొంటున్నట్లు తేలుస్తుంది. ఇందులోసుమారు 13 వేల మందికిపైగా 30 ఏళ్లలోపు యువకులే ఉన్నట్లు గుర్తించారు. వీరిలోనూ పట్టణ ప్రాంతాలకు చెందిన వారే అధికంగా ఉన్నారు. కంప్యూటర్ సంబంధిత ఉద్యోగాలు చేసే వారితో పాటు,ప్రైవేటు ఉద్యోగులు, ఉద్యోగాల వేటలో ఉంటూ ఒత్తిడికి లోనవుతున్న వారితో పాటు, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వంటివి వ్యాధికికారణమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో యాభైఏళ్ల పైబడిన వారు ఎక్కువగా బీపీతో బాధపడుతున్నట్లు తేలింది. వీరందరినీ గుర్తించిన వైద్యారోగ్యశాఖ ప్రతినెలా మందులు పంపిణీ చేస్తోంది.3,205 షుగర్ రోగులుజిల్లాలో 23,405 మంది షుగర్ వ్యాధిగ్రస్తులుఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యాధిబారిన పడ్డ వారిలో యువత కూడా ఉండటం ఆందోళన కలిగిస్తోందని చెబుతున్నారు. డయాబెటీస్‌వ్యాధి జీవన శైలిపై ఆధారపడి ఉంటుందని. వంశపారంపర్యంగా లేదా మానసికఒత్తిడి, జంక్ ఫుడ్ తీసుకోవడం, సరైన వ్యాయామంలేక పోవడం, పొగాకు, మద్యం వంటి వ్యసనాలతోపాటు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగాఆహారపు అలవాట్లను మార్చుకోకపోవడం వంటివిషుగర్ వ్యాప్తికి కారణాలుగా తెలుస్తోంది.

### డి. ఎం. హెచ్.. డాక్టర్ కోటాచలం



పట్టణవాసులతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజల్లోనూషుగర్ రోగులు ఉన్నట్లు సర్వేలో తెలుస్తోంది.ప్రస్తుతం వీరందరికీ ప్రభుత్వం ఎన్సీడీ కిట్లు పంపిణీ చేస్తోంది.జాగ్రత్తలు పాటించాలి జిల్లాలో అత్యధిక మందిబీపీతో బాధపడుతున్నట్లుతేలింది. బీపీ ఉన్నవాళ్లు తప్పకుండా డాక్టర్ సలహామేరకు మందులు వాడాలి. ఆరోగ్యకరమైన ఆహారపుఅలవాట్లను పాటించాలి. రోగులకు ఎన్సీడీ కిట్‌ద్వారా ప్రభుత్వం అన్ని రకాల మందులు అందిస్తోం ది. క్రమం తప్పకుండా ఇవి వాడాలి. షుగర్నుఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దు.

# ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యా యత్నం

**కోదాడ రూరల్, జూలై 4 ప్రభాతవార్త**

పట్టణంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యాయత్నం చేసుకోవడం కలకలం సృష్టించింది. భార్యా భర్తల మధ్య జరిగిన వివాదంలో వారిద్దరితో పాటు వారి కూతురు కూడా ఆత్మహత్యకు ప్రయత్నించడం అందరినీ కలిచివేసింది. స్థానికుల సమాచారం మేరకు హుజూర్‌నగర్ మండలం వేపల సింగారం గ్రామానికి చెందిన మాచిరెడ్డి రామిరెడ్డి, జ్యోతి దంపతులు తమ కూతురు స్నేహతో కలిసి మూడు నెలల క్రితం కోదాడకు వచ్చి గణేష్‌నగర్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని ఉంటున్నారు. రాంరెడ్డి నిత్యం మద్యం తాగుతుండడంతో ఆయనను తాగుడు మానిపించాలనే ఉద్దేశ్యంతో కోదాడకు వచ్చారని స్థానికులు చెబుతున్నారు. అయినా రాంరెడ్డి రోజూ మద్యం తాగి ఇంటికి వస్తుండడంతో భార్యాభర్తల మధ్య రోజూ గొడవలు జరుగుతున్నాయని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి కూడా రాంరెడ్డి మద్యం సేవించి రావడంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. అదే సమయంలో క్షణికావేశానికి గురైన భార్యాభర్తలు కూల్ డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. ఇంట్లో నిత్యం గొడవలు జరుగుతుండడంతో మనస్తాపానికి గురైన కూతురు స్నేహ సైతం అదే పురుగుల మందు కలిపిన కూల్‌డ్రింక్ తాగింది. ఆలస్యంగా గమనించిన స్థానికులు వారిని పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అక్కడ వారి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు. ఆలస్యంగా బయటపడిన ఈ ఘటన కోదాడ పట్టణంలో కలకలం రేపింది. కాగా రాంరెడ్డి కూతురు స్నేహ మరో నెల రోజుల్లో యుఎస్ వెళ్లాల్సి ఉందని, ఇంతలోనే ఈ ఘటన చోటుచేసుకుందని బంధువులు పేర్కొంటున్నారు.

# క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువులు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




భువనగిరి ప్రభాతవార్త : పంటల వివరాలను 15 రోజులలో ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఏడీలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో రైతుబంధు, రైతు భీమా, పంట వివరాలు నమోదు, ఎరువులు, విత్తనాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకు 10 వేల 7 ఎకరాలలో వరి నాట్లు అయ్యాయని, లక్షా 78వేల 607 ఎకరాలు వరి నాట్లకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. లక్షా 127 ఎకరాలలో పత్తి పంట వేయడం జరిగిందని, అలాగే కందులు 180 ఎకరాలలో వేశారని, మిగతా పంటలన్ని కలిపి 8వేల ఎకరాలలో వేయడం జరిగిందని అన్నారు. పంటల పూర్తి వివరాలను 15 రోజులలోపు ఆన్లైన్ నమోదు పూర్తి చయాలని ఆదేశించారు. ఎరువులపై మాట్లాడుతూ.. జూలై మాసం చివరి వరకు జిల్లాలో 16,947 మెట్రిక్ టన్నులు అవసరం కాగా 16,397 మెట్రిక్ టన్నుల స్టాక్ ఉందని, క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా జరగాలని ఆదేశించారు. రైతుబంధుపై సమీక్షిస్తూ జిల్లాలో 2 లోల 66 వేల 881 పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నాయని, 18,611 పాస్ పుస్తకాలు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని ఈనెల 7వ తేదీలోఓగా డాటా తీసుకొని రైతుబంధు పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. రైతు బీమాపై మాట్లాడుతూ.. జిల్లాలో 20 కేసులు పెండింగులో ఉన్నాయని, వీటికి సంబంధించిన పత్రాలతో రెండు రోజుల్లోపు అప్లోడ్ పూర్తి చేయాలని తెలిపారు. సమీక్షా కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం వరకు కొనసాగిన భట్టి పాదయాత్ర

# ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పాశం నరేష్‌రెడ్డి

**తిప్పర్తి, జులై 4, ప్రభాతవార్త:** ఖమ్మంలో నిర్వహించిన జన గర్జన బహిరంగ సభ అనంతరము పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో తన వెంటే నడిచిన పాదయాత్ర బృంద సభ్యులతో ఖమ్మం జిల్లాలోని నాగులవంచలో ఆత్మీయ సమావేశం మల్లు భట్టి విక్రమార్క నిర్వహించారు. 109 రోజులు, 17 జిల్లాలు, 36 నియోజకవర్గాల గుండా కొనసాగిన సుదీర్ఘ పాదయాత్రలో పాల్గొన్న సభ్యులు తమ అనుభూతి అనుభవాలను భట్టితో కలిసి పంచుకున్నారు. పాదయాత్రలో పాల్గొన్న కళాకారులు, సహాయక సిబ్బందిని పేరుపేరునా పలకరించి అభినందించారు. పాదయాత్ర కొనసాగిన మొత్తం భట్టితో పాల్గొన్న ఉస్మానియా జెఎసి అధ్యక్షులు, పిసిసి కార్యదర్శి లోకేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ రవిబాబు, గాలి బాలాజీ, కల్లీ వెంకట్, వేణు ముదిరాజ్, జేరిపోతుల అంజని గౌడ్, రాజీవ్ గాంధీతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన నల్లగొండ డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంజ నగేష్ తదితరులు పాల్గొన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయ సూచికగా, సమాజంలో శాంతి సామరస్యం, ఐక్యత పేద ప్రజలకు సంక్షేమం కోసం తెల్ల పావురాలను గాలిలోకి భట్టి



విక్రమార్క నందిని దంపతులు ఎగరవేశారు. అనంతరము పాదయాత్ర సభ్యులు జిల్లా నాయకులు, కార్యకర్తలతో కలిసి భోజనాలు చేశారు. మూడున్నర నెలల అనంతరం ఖమ్మం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయము ప్రజా భవన్‌లో కాలు మోపారు. భట్టి విక్రమార్క సతీమణి నందిని సాంప్రదాయ ప్రకారం మంగళహారతితో కార్యాలయంలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రజా భవన్ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు కోలాహలంగా భాణసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు.

# టెండర్‌దారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా పాత వాహనాల వేలం పూర్తి

**జిల్లా ఎస్పి కె. అపూర్వరావు**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : అన్నోన్ (అన్‌క్లైమ్డ్/అబాండెడ్ వెహికిల్స్) స్క్రాబ్ వివిధ రకములైన (96) టు వీలర్స్, (17) త్రీ వీలర్స్, (05) ఫోర్ వీలర్స్ (మొత్తం 118) వాహనాలపై కేసులు నమోదు చేసి పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు సంబంధిత వాహన యజమానులు ఎవరైనా ఉంటే వాహన డాక్యుమెంట్లు చూపించుకొని వాహనాలను తీసుకొని వెళ్ళాలని తెలియజేయడం జరిగింది. (6) నెలల వ్యవధి గడువు ముగిసినందున జిల్లా పరిధిలోని (118) వివిధ రకాల వాహనాలకు జిల్లాఎస్పి నియమించిన కమిటీ ఆధ్వర్యంలో పూర్తి పారదర్శకంగా జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం నందు టెండర్‌దారుల సమక్షంలో బహిరంగ వేలం వేయబడినదని జిల్లా ఎస్పి తెలిపారు. వాహనాల వివరాలు.. 2 చక్రాల వాహనాలు : 96, 3 చక్రాల వాహనాలు : 17, 4 చక్రాల వాహనాలు : 05, మొత్తం వాహనాలు : 118, వేలం ద్వారా సేకరించిన మొత్తం రూ. 7లక్షలు ఈ కార్యక్రమాన్ని అడిషనల్ ఎస్పి కెఆర్‌కె ప్రసాద్‌రావు, యంటిఓ శ్రీనివాస్, ఆర్ఐ వెల్ఫేర్ స్పర్ధన్‌రాజ్, సిఐ ట్రాఫిక్ శ్రీను, సూపరిండెంటెండ్ దయాకర్ ఆధ్వర్యంలో పూర్తి చేయడం జరిగింది.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి జూలై 4 ప్రభాతవార్త** : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శిం చుకొని తరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యానికి నాంది పలికిన దొడ్డి కొమురయ్య

### తెలంగాణ సాయుధం పోరాటం తొలి అమరుడు

### కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో మంత్రి జగదీష్‌రెడ్డి



**ప్రభాతవార్త, సూర్యాపేట :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, ప్రజా చైతన్యానికి నాంది పలికిన మహనీయుడు అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో తెలంగాణ అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గత పాలకులు ఎన్నడూ తెలంగాణ త్యాగ ధనులను స్మరించకుండా మరుగున పడేశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొమురయ్య లాంటి మహనీయులందరినీ గౌరవించుకుంటూ జయంతులు, వర్ధంతులు అధికారకంగా జరుపుకుంటున్నామన్నారు. ఆయన మరణానికి ఒక ప్రత్యేకత ఉ ందన్నారు. గ్రంధాలయాల ఏర్పాటు ఉద్యమంలా ప్రారంభించి ప్రజలను చైతన్యపరచి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టారన్నారు. దొరలు, భూస్వాముల దౌర్జన్యానికి ఎదురొడ్డి ప్రాణాలు అర్పించారన్నారు. వరంగల్ జిల్లాలో సాధారణ గొర్రెల కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య మహోన్నత ఉద యమంలో భాగస్వామ్యం కావడం తెలంగాణ ప్రజలకు గర్వకారణమన్నారు. ఆయన త్యాగాలు భావితరాలకు ఆదర్శం కావాలన్నారు. అందుకే ప్రభుత్వం వర్ధంతిని అధికారకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జడ్పీటీసి జీడి భిక్షం, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఇంచార్జి టీఆర్‌వో రాజేంద్రకుమార్, డిఆర్‌డివో కిరణ్‌కుమార్, జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, డిఎఫ్‌వో సతీష్‌కుమార్, సీపీవో వెంకటేశ్వర్లు, వసంత సత్యనారాయణ పిల్లే, జీవన్ కేశవ్, రాపర్తి శ్రీను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ కొత్త వంతెనకు 20 వసంతాలు

### 2004లో జులై 4న కొత్త వంతెన ప్రారంభోత్సవం

**నాగార్జునసాగర్, జులై 4, ప్రభాతవార్త :** రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ ఏర్పాటు చేసిన నాగార్జునసాగర్ మైత్రి వారధి 19 సంవత్సరాలు పూర్తి చేసుకొని 20వ వసంతంలోకి అడుగిడింది. ఈ డ్యామ్ నిరినంచక ముందు మాచెర్ల నుండి విజయపురి సౌత్ మీదుగా తెలంగాణలోకి ప్రవేశించాలి. డ్యామ్ నిర్మాణ సమయంలో రవాణా రాకపోకల దృష్ట్యా డ్యామ్ కింద భాగములో ఒక వంతెన నిర్మించారు. అది 1964 సంవత్సరంలో వచ్చిన అకస్మిక వరదలతో ఆ వంతెన కూలిపోయింది. ఆనాటి నుండి ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలకు బస్సులు వాహనాలు కూడా ప్రధాన (డ్యామ్ మీదుగా) రహదారిపై నుండి నడిచేవి అయితే నాగార్జున సాగర్ డ్యాం పటిష్టత దెబ్బతింటుందని నిపుణులు ఆందోళనలు వ్యక్తం చేయడంతో 2001వ సంవత్సరంలో సాగర్ డ్యామ్ దిగువన వంతెన కోసం రూ. 24కోట్ల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించారు. 2004 జులై 4 డ్యామ్ దిగువన నూతనంగా నిర్మించిన కొత్త బ్రిడ్జి అప్పటి ముఖ్యమంత్రి దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ బ్రిడ్జి ప్రారంభంతో రెండు తెలుగు రాష్ట్రాల దూరం 9 కిలోమీటర్లు తగ్గి రవాణా సులభతరం అయింది. 2005 నుంచి ప్రధాన డ్యామ్ పైకి పర్యటకులను, ప్రజలను వాహనాలను నిషేదించారు. దీంతో ప్రధాన డ్యాం పై ఒత్తిడి మరింత తగ్గింది.



**కొత్త బ్రిడ్జి నిర్మాణంతో దూరం తగ్గింది :** విశ్రాంత హెచ్‌ఎం ఎం. రాములు

కొత్త బ్రిడ్జి ఏర్పాటుతో రెండు రాష్ట్రాల ప్రయాణ దూరం తగ్గింది. అదేకాక పర్యాటకులకు జలాశయం నీటిని వదిలినప్పుడు ఆ సాగర్ సోయగాలను చూడడం ఒక అద్భుతం.



**సాగర్‌డ్యాంను అతి దగ్గరగా చూడగలుగుతున్నాము:** దీకొండ వేణు స్థానికుడు

కొత్త బ్రిడ్జిపై నుండి ప్రయాణం చేసే ప్రయాణికులు అందరూ డ్యాం అందాలను వీక్షించి అవకాశం కలిగింది. డ్యాంతో పాటుగా కృష్ణమ్మను ప్రత్యేక్షంగా చూడగలుగుతున్నాము.

# బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎస్సీ విద్యార్థుల నుండి దరఖాస్తులు



**భువనగిరి ప్రభాతవార్త:** జిల్లాలో చదువు కోనుచున్న ఎస్సీ విద్యార్థుల కొరకు 2023-24 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలెబుల్ స్కీం కింద ఇంగ్లీష్ మీడియం 1వ తరగతి(డే స్కాలర్), 5వ తరగతి(రెసిడెన్షియల్) విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, నేడొక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయము 2023.04.01 తరువాత రూ.1,50,000లోపు గ్రామీణ ప్రాంతములలో నివసించే వారికి ఉండాలని, కుల, ఆదాయ(మీసేవా) ద్వారా పొందిన ధృవీకరణ పత్రములు సమర్పించాలని, రేషన్ కార్డు, జనన ధృవీకరణ పత్రము, ఆధార్‌కార్డు (ఉన్నట్లయితే), 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో కార్యాల పని దినాలలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి, రూమ్ నెంబర్(ఎస్.17), రెండవ అంతస్తు కలెక్టర్ కాంప్లెక్స్, రాయగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయములో దరఖాస్తు పొందగలరని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు ఈనెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కలెక్టర్ కార్యాల యంలో సమర్పించాలని, ఈ పథకమునకు దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కటుంబ సభ్యులతో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు గాని, గతములో బెస్ట్ అవైలెబుల్ స్కీం కింద గాని చదువుచున్నట్లయితే ఇప్పుడు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం లేదని తెలిపా రు. దీనికి సంబంధించిన డ్రా జిల్లా కలెక్టర్ సముదాయము, రాయగిరి యందు ఈనెల 20వ తేదీన ఉదయం 11 గంటలకు డ్రా తీయబడుతుందని తెలిపారు.

## ప్రభాతవార్త ఎఫెక్టు....

### ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జి సస్పెన్షన్

### పిఎసిఎస్ చైర్మన్, కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు



**మర్రిగూడ, జూలై 4 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మర్రిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని మర్రిగూడ, ఎరుగండ్లపల్లి గ్రామాల్లో ఈ ఏడాది యాసంగి సీజన్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యంలో తరుగు ఎక్కువ తీశారనే రైతుల ఆరోపణలపై దగా పడిన రైతుల కష్టార్జితం సహకారం హాంఫట్ శీర్షికన ప్రభాతవార్త ప్రచురించిన కథనానికి స్పందనగా జిల్లా స్థాయి ఉన్నతాధికారి మర్రిగూడ పిఎసిఎస్ ఇంచార్జి శివసాయికుమార్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా సహకార అధికారి వై. రాజేందర్‌రెడ్డి సస్పెన్షన్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పిఎసిఎస్ చైర్మన్ పందుల యాదయ్య, కార్యదర్శి శ్రీనివాస్‌లకు సంజాయిషీ కోరుతూ నోటీసులు జారీ చేశారు. మండలంలోని రెండు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు ఎక్కువ తీశారని రైతులు ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో తక్షణ చర్యల్లో భాగంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఇంచార్జి శివసాయికుమార్‌ను సస్పెండ్ చేయడంతో పాటు పిఎసిఎస్ చైర్మన్, కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## భూ సర్వే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### -కలెక్టర్ పమేలా సత్పతి



**భువనగిరి ప్రభాతవార్త :**

భూ సర్వే ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి సర్వేయర్లను ఆదేశించారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో మండల సర్వేయర్ నెలవారి సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఎఫన లైన్ దరఖాస్తుల ను క్షేత్రస్థాయిలో సర్వే చేసి, సరిహద్దు తదితర వివాదాలను పరిష్కరిం చాలని, అదేవిధంగా ప్రజావాణిలో వచ్చిన భూసర్వే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సర్వేయర్లను ఆదేవించారు. జిల్లా కలెక్టర్ నిధుల నుండి కొత్తగా మంజూరు చేసిన శాటిలైట్ ద్వారా భూమి హద్దులు కొలిచే యంత్రాన్ని (డిజీపీఎస్ యంత్రాన్ని) ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డు ఎ.డి. మధుసూదన్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని మండల కేంద్రంలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య మాట్లాడుతూ తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈతరం విద్యార్థులకు దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాటాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని హైదరాబాద్ ట్యాంకుబండ్‌పై వారి విగ్రహాలను పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రాలలో దొడ్డి కొమురయ్య విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆనాడు భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ప్రాణాలను పణంగా పెట్టి నైజాం దొరలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్రకారుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జంబుద్వీప జన సమితి రాష్ట్ర నాయకులు పత్తెపురం యాదగిరి, బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, రైతు సంఘం నాయకులు కడారి లింగయ్య, యాకయ్య, అబ్రహం, రాములు, సోమయ్య, సత్యనారాయణరెడ్డి, రమేష్, కాసాని శ్యామ్, సాంబయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో : తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లంల యాదగిరి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కామ్రేడ్ దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడని నిజాం నిరంకుశత్వ పాలనలో భూస్వాములు దొరల పెత్తందార్ల దేశ్‌ముఖ్‌లు గ్రామాలను పట్టించుకోని వెట్టి బానిసత్వం స్త్రీలపై ఆత్యాచారాలు భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ ఉప్పలయ్య, మండల నాయకులు ఎక్బాల్, ఫయాజ్, మల్లయ్య, అశోక్, సైదులు, వెంకటయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని మున్సిపాల్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ మాట్లాడుతూ విసునూరు గడీల దొరలకు వ్యతిరేకంగా ఉద్యమించిన దిశాలి, నైజాం దొరల తూటాలకు నేలరాలిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, శ్రీలత, సరిత, మేనేజర్ బుచ్చిబాబు, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలకు హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత

*తుంగతుర్తి 04 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంకు హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఎన్జీఓ ఆధ్వర్యంలో చేయూతనందించారు. మంగళవారం ఆ సంస్థ సభ్యులు శ్రీకాంత్, జగదీష్, శ్రీనివాస్‌ల మిత్ర బృందం సహకారంతో రూ.26,300 విలువైన 12 ఫ్యాన్లు, 15 ట్యూబ్‌లైట్లతో పాటు ఇతర ఎలక్ట్రిక్ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్‌కు పాఠశాల అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ, ఉపాధ్యాయులు, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ సభ్యులు బుద్దా ప్రవీణ్, వర్దెల్లి మహేష్, మేడ్దుల లింగరాజు, వర్దెల్లి భవాని తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులను పరిశీలించిన చైర్మెన్

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 9వ వార్డు ఈదులపర్రె తండాలో సిసి రోడ్డు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ మంగళవారం పరిశీలించారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, బిల్ కలెక్టర్ పరశురాం తదితరులు ఉన్నారు.

## బూత్ లెవల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

*నాగారం 04 ప్రభాతవార్త*



బూత్ లెవల్లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ అన్నారు. మంగళవారం నాగారం మండలంలో మేరా బూత్ సబ్సే మజ్బూత్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని అన్నారు. రాష్ట్రంలో అనేక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపి పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మొల్కపురి చిరంజీవి, ఇస్తారక్, రత్నకుమారి, సుజాత, నర్సయ్య, వెంకన్న, బాలకృష్ణ, సైదులు, లక్ష్మినారాయణ, గిరిప్రసాద్, ఎల్లచారి, సోమేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

*నూతనకల్ 04 ప్రభాతవార్త*



ఈ నెల 6 నుండి తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు నకరికంటి శంబయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపిడిఓ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, కృష్ణ, ఎంకన్న, సంపత్, సందీప్, ముత్తయ్య, వీరన్న, శ్రావణ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలి

*అడ్డగూడూరు 04 ప్రభాతవార్త*




రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో ప్రభుత్వం విఆర్ఏలకు పే స్కేలు అమలు చేస్తామని చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఆరోగ్య సమస్యలతో విఆర్ఏలు మరణిస్తున్నారని ఆ సంఘం రాష్ట్ర కో చైర్మెన్ దాసరి వీరన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 55 ఏళ్ల పైబడిన వారికి వారసులకు ఉద్యోగాలు కల్పించి అర్హత కలిగిన వారికి వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మేకల యాదగిరి, ఈదుల బాలస్వామి, బందెల వీరస్వామి, చిత్తలూరి స్వామి, సైదులు, నరేష్, ఆంజనేయులు, వెంకన్న, కృష్ణ, చరణ్‌రాజ్, మాధవి, లతీఫ్, యాదగిరి, సురేందర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వైస్ ఎంపిపి

*నాగారం 04 ప్రభాతవార్త*



నాగారం మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల మృతుని కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఆమె వెంట బిఆర్ఎస్ నాయకులు కూరం వెంకన్న, మల్లేష్, కృష్ణయ్య, దయాకర్ తదితరులు ఉన్నారు.

## కుటుంబానికి బియ్యం అందజేత

*నూతనకల్ 04 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన వీరబోయిన భిక్షమమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యం గ్రామశాఖ అధ్యక్షుడు తాడూరి సైదులు 25 కేజీల బియ్యం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌగాని యాదగిరి, రంగారెడ్డి, బాల్‌రెడ్డి, జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దయచేసి రెండు పోటోలు వాడుకోగలరు

## కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: హరిశంకర్‌గౌడ్

ఆలేరు, జూలై 4, ప్రభాతవార్త:

బీజేపీ పార్టీని భూస్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాగాని హరిశంకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలో వైఎస్ఎన్ గార్డెన్ మేరా బూత్ సబ్ సే మజ్బూత్‌లో బాగంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు బడుగు జాహంగీర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పరిపాలన 9 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొని





స్థానిక వైఎస్ఎన్ గార్డెన్ నుండి దుర్గమ్మ గుడి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు వర్ధంతి సందర్భంగా దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా డబుల్ ఇంజన్ సర్కార్ రావడం తథ్యం, ప్రధాని మోడీ సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కేసీఆర్ కుటుంబానికి చమరగీతం పాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ విస్తారక్ దీపక్ కుమార్ తివారీ, కౌన్సిలర్ సంగు భూపతి, తొట మల్లయ్య, బందెల సుబాష్, తునికి దశరత, పసుపునూరి వీరేశం, కటకం రవి, మహిళా మోర్చా నాయకురాలు జాలపు వనజారెడ్డి, బీజేపీ నాయకులు పులిపలుపుల మహేస్‌గౌడ్, కటకం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యంతర భృతి చెల్లించాలి

నూతనకల్ 04 (ప్రభాతవార్త



జూలై 1తో పదవ పీఆర్సి గడువు పూర్తయినందున పీఆర్సి కొరకు కమిటీని నియమించాలని రిపోర్టు వచ్చే వరకు 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల శాఖ ఆధ్వర్యంలో డిటిఎఫ్ సభ్వత్య నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి జి.ప.ఉన్నత పాఠశాలలో రాష్ట్ర మహాసభల ఆహ్వాన పత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కోర్టు స్టేను వెకేట్ చేయించి ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు, కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికుల నియామకం చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన గౌరవ వేతనం వెంటనే అందజేయాలని అన్నారు. ప్రతి మండలానికి ఒక ఎంఈఓ ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సిద్ధిక్ పాష, క్రాంతికుమార్, సీనియర్ సభ్యులు అబ్రహం, సుధాకర్, వెంకన్న, భిక్షం, సాహెబ్ అలీ, వెంకటనారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

మోతె, జూలై 4, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉంటుందని సర్పంచ్ కరుణసాగర్‌రెడ్డి అన్నారు. మోతె మండలంలోని బుర్కచర్ల గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు, ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు పంపినీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సుక్షితమైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను బోదించడం జరుగుతుందన్నారు. బడి ఈడు వయస్సు కలిగిన వారిని బడిలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఏడాదికి రెండు జతల ఏకరూప దుస్తులను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపినీ చేయడం, మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు అన్ని విధాలా సదుపాయాలు కల్పిస్తున్నందున ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు



అనంతుల వెంకన్న, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కొండలక్ష్మీ, ఉపాధ్యాయులు చెరుకు సింహాద్రి, అరుణ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ధిక సహాయం అందజేత

చివ్వెంల ,జులై 04, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఐలాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని గుర్రంతండ వాస్తవ్యులు దరవత్ దేవా గారి ద్వితీయ కూమారుడు జగన్ గారు అకాల మరణం చెందినారు, వారి పార్ధివా దేహానికి పూలమాల వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మరియు వారి కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్ధిక సహాయం అందజేసిన ఐలాపురం గ్రామ సర్పంచ్ బోడపట్ల సునీత శ్రీను, ఈ కార్యక్రమం లో వారితో పాటు కిషన్, వినోద్, తిరుమల చారీ, కృష్ణ, సందీప్, అనిల్, మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు తవ్వారు.. పూడ్చడం మరిచారు.

మోతె, జూలై 4, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించుటకు ప్రవేశపెట్టిన పథకం మిషన్ భగీరథ, ఈ పథకం కింద మిషన్ భగీరథ పైపులు సరిచేసి ఆ తర్వాత గుంతలను పూడ్చడం మరిచారు. దీంతో దారి వెంట వెళ్లే వాహనదారులు, బాటసారులు సైతం జంకుతూ ప్రయాణం సాగిస్తున్నారు. మండలంలోని మామిళ్లగూడెం నుండి విభలాపురం వెళ్లే రోడ్డులో మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టేందుకు సిబ్బంది పూడిక తీసి మరమ్మత్తులు చేపట్టారు. కానీ ఆ తీసిన మట్టిని రోడ్డుపైన ఉంచేశారు. రోడ్డు మూలమలుపు కావడంతో ప్రయాణికులకు ఆ దారి వెంట వెళ్లాలంటే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, అదే



కొత్తవారు వస్తే మరి ఇబ్బందికరంగా మారే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించాలి: ఎమ్మెల్యే

ఆలేరు, జూలై 4, ప్రభాతవార్త:



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలో దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య పాత్ర మరువలేనిదని భూమికోసం ముక్తి కోసం పోరాడిన మహా మనిషి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మదర్‌డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి లక్ష్మణ్, మెటకొండూరు జెడ్‌పీటీసీ పల్ల వెంకట్‌రెడ్డి, కర్రే వెంకటయ్య, కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాధవరెడ్డి మృతి పట్ల మంత్రి సంతాపం

పెన్‌పహాడ్, జూలై 4, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, నారాయణమాధవరెడ్డి(45) అనారోగ్యంతో రాత్రి హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో మృతి చెందారు. మంగళవారం మృత దేహాన్ని గ్రామంలోని తన స్వగృహానికి తరలించగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి మాధవరెడ్డి మృతి పట్ల ప్రగాడ సంతాపం తెలిపారు. కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. మాదవరెడ్డి మృతి కుటుంబానికి పార్టీకి తీరనిలోటని అన్నారు. మృతునికి బార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. సంతాపం తెలిపిన వారిలో సర్పంచ్ మండలి మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్



నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచులు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మండలి కృష్ణ, నాయకులు మామిడి నాగయ్య, కొండా జానకిరాములు, నారాయణ ఉమా మహేశ్వర్‌రెడ్డి, సుంకరబోయిన అచ్చులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ, మాదిగ ఉప కులాలకు సామాజిక న్యాయం

శాలిగౌరారం 04 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా ఇన్‌చార్జి బోడ సునిల్ అన్నారు. మంగళవారం మండలంలోని వంగమర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల గ్రామ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జూలై మూడో వారంలో హైదరాబాదులో జరిగే బహిరంగ సభకు లక్షలాదిగా తరలి రావాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలపాక దాస్, సాల్మన్, అనిల్, పవన్, రవి, వెంకన్న, వినోద్, ప్రసన్నకుమార్, వెంకన్న, ఇజ్రాయిల్, రమేష్, జగదీష్, నవీన్, వాసు,



అఖిల్, పరమేష్, అరుణ్‌కుమార్, సైదులు, ఉదయ్‌కుమార్, రమేష్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి తన వంతుగా సహాయం చేస్తా: కుందూర్ జయవీర్

పెద్దవూర, జూలై 4 ప్రభాతవార్త:

ఇటీవల కురిసినా గాలి వానలకి నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం తెప్పలమడుగులోని మద్దిమడుగు కాశయ్య ఇంటిపై కప్పు రేకులు లేచిపోవడంతో వారికి జరిగినా నష్టాని ్న యువనేత కుందూరు జయవీర్‌రెడ్డి ఫోన్ ద్వారా తెలుసుకుని నేను ఉన్నాను ఆధైర్యపడవద్దు అని భరోసా ఇస్తూ వారికి ఇంటి నిర్మాణంకి కావలసిన అన్ని రేకులు ఇప్పిస్తానని మాట ఇవ ్వడం జరిగింది. అట్టి నగదు ఈ రోజు నాగార్జునసాగర్‌లో తన నివాస గృహంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి ప్రధాత పిసిసి డెలిగేట్ మెంబర్ కర్నాటి లింగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళాధ్యక్షురాలు చలమల సువర్ణ విజయభాస్కర్‌రెడ్డి, తెప్పలమడుగు కా ంగ్రెస్ పార్టీ మహిళాధ ్యక్షురాలు పల్లెబోయిన పావని, ఉట్లపల్లి కాంగ్రెస్



పార్టీ మహిళాధ్యక్షురాలు పద్మ, యువజన, కాంగ్రెస్ నాయకులు తరి రాంబాబు పాల్గొనడం జరిగింది.

## క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నివేదికలు జిల్లాస్థాయి అధికారులకు పంపించాలి

### స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కుష్బూగుప్తా

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నివేదికలు జిల్లాస్థాయి అధికారులకు పంపించాలని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కుష్బూగుప్తా ఆదేశించారు. మంగళవారం నాడు కలెక్టరేట్ నుండి ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఏపివోలు, ఎపిడిలు, ఎస్‌బియం కోఆర్డినేటర్లతో తెలంగాణకు హరితహారం, సంపద వనాలు, గ్రామపంచాయితీకి పక్కా భవనాలు, వైకుంఠదామాలు, స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ, నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్లు, బిసి సంక్షేమ శాఖచే వివిధ కులవృత్తుల వారికి ఆర్థిక సహాయం అనే అంశాలపై ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధనపుకలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో అమలవుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామపంచాయితీ పరిధిలో కూలీల హాజరు సంఖ్య పెరగాలని ఆమె తెలిపారు. ఎంపిడిఓలు దగ్గర గ్రామపంచాయితీ వారిగా మొక్కల వివరాలు లక్ష్యాలు, శాఖ పరంగా తెలిసి ఉండాలని ఆమె సూచించారు. ప్రతి గ్రామపంచాయితీలో ఇంకుడు గుంతలు ఏర్పాటు గురించి సంబందిత ఎంపిఓలు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయితీకి ఐదుకు తగ్గకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణలో భాగంగా జిపిలను పరిశీలించి మోడల్ గ్రామపంచాయితీలుగా తీర్చి దిద్దాలన్నారు. హరితహారంలో ప్రతి రోజు జరిగేకార్యక్రమాల వివరాలను జిల్లా అధికారులకు విధిగా పంపించాలన్నారు. గ్రామీణ నీటి సరఫరాలో భాగంగా మిషన్ భగీరథ నీటిని అన్ని గ్రామపంచాయితీలకు సరఫరా జరుగుతుందా అని అడిగి తెలుసుకున్నారు.



పనుల పురోగాభివృద్ధికి సంబంధించిన ఫోటోలను వెంటనే తనకు పంపించాలని ఆమె కోరారు. వైకుంఠదామాలకు నీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. ఎక్కడైనా నీటి సరఫరా లేనట్లయితే వారం రోజుల్లో పూర్తి చేయలన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారు వివిధ వృత్తుల వారికి ఆర్థిక సహాయం కింద ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను వెంటనే గ్రామపంచాయితీల వారిగా పరిశీలించాలని ఆమె ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, డిఆర్‌డిఓ కాళిందిని, పంచాయితీరాజ్ ఈఈ తిరుపతయ్య, మిషన్ భగీరథ ఈఈ ఇంజనీర్ ఎండి ముజిబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఆర్థిక అక్షరాసత్య అనే అంశంపై క్విజ్ పోటీ

ప్రభాతవార్త ప్రతినిధి,

నల్లగొండ: స్థానిక ప్రభుత్వ డైట్ ఉన్నత పాఠశాల, నల్లగొండ నందు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఆర్థిక అక్షరాసత్య అనే అంశంపై నిర్వహించిన క్విజ్ పోటీల యందు మండల స్థాయిలో మొదటిస్థానం పొందిన పాఠశాలల విద్యార్థులకు మంగళవారం జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జిల్లా నుండి మొత్తం 17 పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొంపల్లి విద్యార్థులు మొదటి బహుమతిని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నార్కెట్‌పల్లి విద్యార్థులు ద్వితీయ బహుమతిని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూర విద్యార్థులు మూడవ బహుమతిని గెలుచుకున్నారు. ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న గెలుచుకున్న విద్యార్థులకు రూ. 10వేలు, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు రూ. 7,500, తృతీయ స్థానం పొందిన విద్యార్థులకు రూ. 5వేలు ఆర్‌బిఐ వారు ప్రోత్సాహక బహుమతిగా అందించనున్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు తేది 10జులై 2023న హైద్రాబాద్‌లో రాష్ట్ర స్థాయిలో జరుగు క్విజ్‌పోటీలలో పాల్గొనవలసి ఉన్నది. ఈ కార్యక్రమంలో నల్లగొండ మండల విద్యాధికారి అరుంధతి, ఆర్‌బిఐ నోడల్ ఆఫీసర్ వెంకటేశ్, నాబార్డ్ డిడిఎం వినయ్ కుమార్, ఎల్‌డిఎం శ్రామిక్, డైట్‌ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల్‌రెడ్డి, వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

## జావీద్‌కు ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు, జూలై 4, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలో 12వ వార్డుకు చెందిన ఆఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు ఎండీ జావీద్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఈ విషయాన్ని తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ 12వ వార్డు కాంటెస్ట్ కౌన్సిలర్ మల్లెల శ్రీకాంత్ మంగళవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మాజీ ఎంపీటీసీ జైనొద్దీన్, 6వ వార్డు కాంటెస్టెడ్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కలకుంట్ల లోకేష్, యూత్ టౌన్ అధ్యక్షులు జూకంటి సంపత్, బీమాగాణి ప్రబు, ఎండీ జలీల్, ఎండీ మక్షుద్, కాసుల బాస్కర్, ఎండీ బాబా, గాండ్ల చందు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పరామర్శ

పెన్‌పహాడ్, జూలై 4, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన సోషల్ మీడియా వారియర్ నిమ్మల ప్రవీణ్ తండ్రి వెంకటయ్య అనారోగ్యానికి గురికాగా మంగళవారం గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ ఛైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచులు మండలి మల్లయ్య, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మీసాల రమణ దేవయ్య, కృష్ణ, మామిడి నాగయ్య, అచ్చాలు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమఫోరం కన్వీనర్‌గా ఎన్నికైన చాంద్

రామన్నపేట, జూలై4 ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన ఎస్.కె చాంద్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఉదయమఫోరం రాష్ట్ర అద్యక్షులు చీమ శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా చాంద్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముఖ్యపాత్ర పోషించిన ఉద్యమకారులకు గుర్తింపు లేదని, కొత్తగా ఏర్పడిన జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు సంక్షేమ కార్యక్రమాలు చేపడ్తున్న విధంగా ఇక్కడి తెలంగాణ ఉద్యమకారులకు అందించడమే కాకుండా వారికి గుర్తింపు కార్డును ఇవ్వాలని డిమాండ్ చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు పి.సురేందర్‌రెడ్డి, రాంబాబు, ఆంజనేయచారి, యాదగిరి, సంగిషెట్టి క్రిస్టోఫర్, సంగిషెట్టి జనార్ధన్, ఎం.డి మున్నా, ఎస్.లక్ష్మమ్మ, బి.ఉమ, కళ్యాణి, చిరంజీవి, ఎం.డి యాకూబ్, ఎం.రాంచంద్రంలకు ఆయన కృతజతలు తెలిపారు.

## అల్లూరి స్ఫూర్తితో సమస్యలు పరిష్కరించుకుందాం

రామన్నపేట, జూలై4 ప్రభాతవార్త

కామ్రేడ్ దొడ్డి కొమురయ్య, అల్లూరి సీతారామరాజుల స్ఫూర్తితో ప్రజా సమస్యలు పరిష్కరించుకుందామని సి.పి.యం మండల కార్యదర్శి వర్గసభ్యులు గాదె నరెందర్ పిలుపునిచ్చాడు. దొడ్డి కొమురయ్య వర్ధంతి, సీతారామరాజు జయంతిలను పుస్కరించుకుని మంగళవారం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా నరెందర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీసి పరిష్కరించడంలో సి.పి.యం ఎప్పుడూ ముందుంటుందని, బి.సి కార్పోరేషన్‌కు దరఖాస్తు చేసుకున్న బి.సిలకు ప్రతీ ఒక్కరికీ లక్ష రూపాయల లోను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బావండ్లపల్లి బాలరాజు, కందుల హనుమంతు, పిట్టల శ్రీనివాస్, గన్నెబోయిన విజయభాస్కర్ పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ బిఎస్పీ

నార్కట్‌పల్లి, జులై 4 ప్రభాతవార్త

ప్రజల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని ఆ పార్టీ జిల్లా ఇంచార్జ్ ఆదిమల్ల గోవర్ధన్, పంబాల అనిల్‌లు అన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలాల పర్యటనలో భాగంగా మంగళవారం నార్కట్‌పల్లి , కట్టంగూరు మండల బిఎస్పీ పార్టీ రివ్యూ మీటింగ్ నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని వాసవి భవన్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, అటువంటి ప్రభుత్వాన్ని గద్దె దింపి బహుజన రాజ్యం సాధించుకోవాల్సిన అవసరం ఉందని ఎంతో ఉందని ఆయన అన్నారు. ప్రజల పక్షాన కొట్లాడే డా॥ప్రవీణ్ కుమార్ తన ఉన్నతమైన పదవిని వదిలి మరీ ప్రజల పక్షాన కొట్లాడుతున్నారని, పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ పని చేయాలని



అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోడి భీమ్ ప్రసాద్, నాయకులు పాషా భాయ్, గ్యార మారయ్య, నియోజకవర్గ ఇంచార్జ్ మేడి ప్రియదర్శిని, గద్దపాటి రమేశ్, మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శాంతికుమార్, ఏరు వెంకన్న, ఇరు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘాల బలోపేతానికి కార్మికులు ఐక్యంగా పోరాడాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

కార్మిక చట్టాలను రద్దు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని, అట్టి ప్రయత్నాలను తిప్పికొట్టి సంఘాల బలోపేతానికి కార్మికులు ఐక్యంగా పోరాడాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఎఐటియుసి ప్రాంతీయ అధ్యక్షుడు దంతాల రాంబాబు అధ్యక్షతన స్థానిక ధర్మభిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రాంతీయ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎఐటియుసి సాధించిన 42 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం సవరణల పేరుతో రద్దు చేసే ప్రయత్నం చేస్తుండగా సీఎం కెసిఆర్ దానిని సమర్థిస్తున్నాడని విమర్శించారు. రెండవసారి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ఆర్టీసి సమన్వయ కమిటీల గుర్తింపు రద్దు చేసి ఎన్నికలు నిర్వహించకుండా అడ్డుకుంటే ఎన్నికల కొరకు హైకోర్టుకు వెళ్లాల్సి వచ్చిందని గుర్తు చేశారు. సింగరేణి కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులను నిర్వీర్యం చేసి కార్మికుల పొట్ట కొట్టేందుకు కార్మిక చట్టాలను రద్దు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్పోరేట్ సంస్థలు అదానీ, అంబానీ సంస్థల బాగు కోసం కార్మిక చట్టాలను సవరణలు చేయడంతో




ఉద్యోగాలు లేక నిరుద్యోగులు రోడ్ల వెంట తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఐటియుసి పోరాట ఫలితమే కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చామల అశోక్‌కుమార్, బొమ్మగాని శ్రీనివాస్, బోర వెంకటేశ్వర్లు, నిమ్మల ప్రభాకర్, ధీకొండ శ్రీనివాస్, గాలి కృష్ణ, పెండ్ర కృష్ణ, రమేష్, తాళ్ల సైదులు, హరి, ఎడెల్లి శ్రీకాంత్, జానయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన అధికారులు

చిట్యాల రూరల్, జూలై 4 ప్రభాతవార్త

మండలంలోని పేరేపల్లి గ్రామంలోని పేరేపల్లి సమగ్ర వ్యవసాయ రైతు ఉత్పత్తిదారుల క్షేత్రాన్ని మంగళవారం తెలంగాణ, ఏపీ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, అండమాన్ నికోబార్ దీవులకు చెందిన వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధకశాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో చేపడుతున్న వ్యవసాయ ఉత్పత్తులు, నిర్వహణ, మార్కెటింగ్ విధానాలను ఆ వ్యవసాయ క్షేత్రం సీఈవో రూపని రమేష్‌తో పాటు రైతులను వారు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో పంటల దిగుబడికి చేపడుతున్న చర్యలను, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని, సబ్సిడీలను గురించి వారు తెలుసుకున్నారు. వ్యవసాయ విస్తరణ విద్యా సంస్థ ప్రొఫెసర్ డాక్టర్ మధుబాబు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో చిట్యాల శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మి, ఇస్రా



సొసైటీ ప్రతినిధి తనుశ్రీ, కర్ణాటక వ్యవసాయ డిప్యూటీ డైరెక్టర్ కె. వెంకటేష్, అసిస్టెంట్ డైరెక్టర్ వెల్లంకిమేట్ శైలజ, తెలంగాణ, తమిళనాడు, ఏపీ శాఖ అధికారులు డాక్టర్ సుకన్య, మీనాక్షి సుందరరాజన్, డాక్టర్ దీపక్ డానియల్, వినయ్ మిల్లర్, రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు సక్రమంగా అమలు చేస్తేనే హ్యాట్రిక్ చాన్స్: జూలకంటి రంగారెడ్డి

ఆత్మకూర్‌ఎస్, జూలై 4, ప్రభాతవార్త:

టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను సక్రమంగా అమలు చేస్తేనే వారు అనుకుంటున్న హ్యాట్రిక్ కొట్టే అవకాశం ఉంటుందని లేకపోతే ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని నెమ్మికల్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తేనే రాబోయే ఎన్నికల్లో మూడోసారి గెలిచే అవకాశం ఉంటుందని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలు ప్రభుత్వం అమలు చేయకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, సీపీఎం జిల్లా



కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి, మండల నాయకులు దండ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# మిర్యాలగూడ డిపోకు బెస్ట్ డిపో అవార్డు

మిర్యాలగూడ క్రైం, జూలై 4 ప్రభాతవార్త

ఆర్టీసి బస్సు డిపోల నిర్వహణతో పాటు లాభాలు గడించిన డిపోల స్థానంలో మిర్యాలగూడ ప్రతిభ చాటింది. మంగళవారం ఆర్టీసి కళాభవల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ ఎండి వీసి సజ్జనార్ మిర్యాలగూడ డిపోని బెస్ట్ డిపో అవార్డుకు ఎంపిక చేసి మేనేజర్ బొల్లెదు పాల్‌కు ప్రశంసపత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. మిర్యాలగూడకు బెస్ట్ డిపో అవార్డు దక్కడం పట్ల ఆర్టీసి ఈడి, ఆర్ఎంలు అభినందనలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు ఎక్కువ తీసిన ఆరోపణలపై మర్రిగూడ పిఏసిఎస్ ఇంచార్జి సస్పెన్షన్

ప్రభాతవార్త ప్రతినిధి,

నల్లగొండ: యాసంగి 2022 23 సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు ఎక్కువ తీసిన ఆరోపణలై మర్రిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జి శివసాయి కుమార్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా సహకార అధికారి వై.రాజశేఖర్‌రెడ్డి సస్పెన్షన్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. యాసంగి 2022 23 సంవత్సరమునకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మర్రిగూడ ద్వారా నిర్వహించిన రెండు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో తరుగు ఎక్కువ తీసినారని రైతులు ఆందోళన చేపట్టినారు. కావున తక్షణ చర్యలో భాగంగా పిఏసిఎస్ మర్రిగూడ ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జి శివసాయికుమార్ సస్పెన్షన్, పిఏసిఎస్ మర్రిగూడ చైర్మన్, సెక్రటరీలకు సంజాయిషీ కోరుతూ నోటీస్ జారీ చేసినట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## గిరిజన గురుకుల విద్యాలయాల యందు ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు పార్ట్ టైమ్ ఉద్యోగాలకు ధరఖాస్తులు ఆహ్వానం

ప్రభాతవార్త ప్రతినిధి,

నల్లగొండ: తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి గిరిజన గురుకుల విద్యాలయాల యందు ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు పార్ట్ టైమ్ టిజిటి/పిజిటి/జెఎల్/పిడి/ఏఆర్‌టి అండ్ క్రాఫ్ట్ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. కావున ఆసక్తి గల అభ్యర్థులు ప్రాంతాయ సమన్వయ అధికారి నల్లగొండ యందు ధరఖాస్తు పొంది అర్హతల ధృవీకరణ పత్రాలు జిరాక్స్ ప్రతులు తేది 5.7.2023 నుండి తేది 8.7.2023 సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత ప్రాంతీయ సమన్వయ అధికారి నల్లగొండ కార్యాలయమునకు సమర్పించుటకు తెలుపనైనది. అభ్యర్థులు సంబంధిత డిగ్రీ, పి.జి సబ్జెక్ట్ మరియు బిఈడిలలో 55శాతం మార్కులు కలిగి ఉండాలి. బాలికల కళాశాలలో మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవలెను.

# దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు అర్పించిన నాయకులు

నార్కట్‌పల్లి, జులై 4 ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాటంలో పెత్తందారుల తుపాకి తూటాలకు నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 77 వ వర్ధంతి సందర్భంగా మండలంలోని వివిధ పార్టీల నాయకులు ఘన నివాళులు అర్పించారు. మంగళవారం బస్టాండ్ వద్ద స్థానిక నాయకులు మట్టిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొమురయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజి సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, గాయం శ్యాంసుందర్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పురం సంతోష్, బిజెపి నేత మంత నర్సింహ్మా యాదవ్, నడింపల్లి శ్రవణ్ కుమార్, జెట్టి వెంకట్, ముంత వెంకన్న, ముద్రబోయిన శంకర్, జాల సైదులు, ముంత మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ యోధుడు అల్లూరి జయంతి వేడుకలు

చింతపల్లి,4జులై,ప్రభాతవార్త:

చింతపల్లి మండల కేంద్రంలో మన్యం విప్లవయోధుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు మంగళవారం బజరం గ్దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ విప్లవం నా జన్మహక్కు అంటూ తెలుగు గడ్డపై గర్జించిన విప్లవజ్యోతి మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు,తెలుగు జాతి ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోమరాజు ప్రదీప్‌కుమార్, అభినవ్ ,కడారి సతీష్,కుకూడవు రామకృష్ణ, వనం శేఖర్, గోడుగు శ్రీను, వెంకటరమణ,శ్రీశైలం, కోటేష్, రామకృష్ణ, నరేష్, నల్లవెల్లి సైదులు, శ్రీనాథ,చక్రం, రాజు, వినోద్,ఆరెకంటి శ్రీశైలం, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**- టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సైదులు**

*మిర్యాలగూడ క్రైం, జూలై 4 (ప్రభాతవార్త*

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం మిర్యాలగూడ ఎంఇఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు తక్షణమే దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేయాలన్నారు. అధిక ఫీజులతో విద్యావ్యాపారం సాగిస్తున్న ప్రైవేట్ పాఠశాలలను కట్టడి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిల్లంచర్ల గోపికృష్ణ, నూకపంగా కాశయ్య, చిలుకల వెంకన్న, రావిరాల నాగేందర్, గణేష్, ఆర్.రమేష్‌నాయక్, నవీన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.




# బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు కొమురయ్య

**-దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి**

**-గొర్ల మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు**

*భూధాన్‌పోచంపల్లి, (ప్రభాతవార్త :*

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, ఆయన స్ఫూర్తితో గొర్రెల మేకల పెంపకం దారులు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గొర్ల కురుముల పక్షాన పోరాడాలని గొర్రెల మకలం పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. మంగళవారం పోచంపల్లి మండల కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో జీఎంపీఎస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఆయన ఆశయాలను సాధిస్తామని నినదించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు మాట్లాడుతూ .. కడివెండి గ్రామంలో జన్మించిన దొడ్డి కొమురయ్య వీర తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు అయ్యాడని అన్నారు. బాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అంటూ విస్నూర్ దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి, బాపుదొర నిరంకుశ బానిసత్వానికి వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాలను ఐక్యం చేసి భూమి, భుక్తి, వెట్టిచాకిరి నుండి పేద ప్రజల విముక్తి కోసం నడుము కట్టి నైజాం నవాబుల, జాగిర్ధారులు భాగస్వాములపై పోరాడిన గొప్ప చరిత్ర కలిగిన వ్యక్తి అని కీర్తించారు. బానిసత్వం నుండి విముక్తి కలిగించి బండి వెనుక బండి కట్టి 16 బండ్లు కట్టి ఏ బండ్లో పోతావు కొడుకో నైజాం సర్కరోడా నీ గోరి కడతాం కొడుక నైజాం సర్కరోడా అంటూ నినాదించిన మహనీయులను ఆయన సేవలను కొనియాడారు. ఆ స్ఫూర్తితోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు దుర్గం అయిలయ్య, నెల్లికంటి జంగయ్య, స్థానిక గ్రామ సంఘం సభ్యులు తంగెళ్ళ బుచ్చయ్య, చంద్రయ్య, బాతుక కొమురయ్య, మైల ప్రకాష్, బాతుక లింగయ్య, పర్వతాలు, గడ్డమీది రాములు, యాదయ్య, కొడె రమేష్, బీరప్ప, అన్నం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే ఎన్నికల్లో బిజేపీ గెలుపు ఖాయం -పడాల శ్రీనివాస్

*ఆత్మకూరు(ఎం), (ప్రభాతవార్త :*

రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమని పడాల శ్రీనివాస్ అన్నారు. భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పీఎస్ గార్డెన్స్‌లో మేరా బూత్ సబ్సే మజ్బుద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. బీఆర్ఎస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదని, మాటల ప్రభుత్వం అని అన్నారు. సొంత డబ్బులతో బూనాది కాల్వ పనులు చేపిస్తున్నామని చెప్పుకుంటున్న ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత ఇంతవరకు పనులు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటని, పూటకో కొత్త పథకం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ జీవితాంతం బీఆర్ఎస్ కుటుంబానికి సరిపోయే డబ్బులు సంపాదించుకుంటున్నారని త్వరలోనే బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెపుతారని అన్నారు. అనంతరం రామలింగేశ్వర ఆలయం నుండి పీఎస్ గార్డెన్ వరకు బీజేపీ పార్టీ నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కాశీనాథ్, మండల ఇంచార్జ్ సుర్వి శ్రీనివాస్, విస్తరక్ సంతోష్, మండల ప్రధాన కార్యదర్శులు నాతి భిక్షపతి, కళ్ళెం రవీందర్, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి గుర్రం చైతన్య, మాజీ మండల అధ్యక్షుడు బండారి సత్యనారాయణ, జిల్లా నాయకుడు బొబ్బిలి ఇంద్రారెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు మేడి సాగర్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మజ్జిగ నరేష్, సోమేష్, పిక్క పరుశురాములు, సంతోష్, మణికంఠ, ఉదయ్, విజయ్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో మోత్కూరు విద్యార్థులకు ద్వితీయ బహుమతి

*మోత్కూరు, (ప్రభాతవార్త ::*

ఆర్థిక అక్షరాస్యతపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో భారత్ రిజర్వ్ బ్యాంకు జిల్లా స్థాయికి ఎంపిక విద్యార్థులకు మంగళవారం జిల్లా కేంద్రం భువనగిరి నిర్వహించిన క్విజ్ పోటీల్లో స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థి బుంగపట్ల అర్జున్, యెదవల్లి ధనుంజయ్ ద్వితీయ స్థానంలో నిలిచి, ఆర్బీఐ ఎల్‌డీవో ప్రశాంత్, ఒఇస్సి, లీడ్ బ్యాంకు ఛీఫ్ మేనేజర్ కే.శ్రీరామకృష్ణ చేతులమీదుగా రూ.4వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులను జిల్లా ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమీషనర్ కృష్ణారెడ్డి, ఎంఈవో ఏపూరి శ్రీధర్, పాఠశాల హెచ్ఎం ఈ.రాంప్రసాద్, గైడ్ టీచర్ బందారపు దుర్గప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు.



# రైతులకు అవగాహన కార్యక్రమం

*నార్కట్‌పల్లి, జూలై 4 (ప్రభాతవార్త*

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆధ్వర్యంలో "రైతు సాధి క్రెడిట్ కార్డు" పథకం యొక్క ప్రయోజనాల గురించి వివరించి వారికి లాభం కలిగే విధంగా దానిని ఉపయోగించుకునే అవకాశాన్ని వివరించడానికి నేడు నార్కట్‌పల్లి రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వ్యవసాయ విస్తరణ అధికారి లియాఖత్ అలీ మహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని , సమావేశానికి ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, 2 ఫోటోలు, పట్టాదారు పాసుపుస్తకం నకలు మరియు బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను తీసుకురావాలని ఆయన కోరారు.

# బిసి ఉద్యోగ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా శ్రీనివాస్

*మిర్యాలగూడ రూరల్, జూలై 4 (ప్రభాతవార్త*



బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా జిల్లా ల్యాండ్ సర్వే అధికారి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మంగళవారం హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శులు బాలచారి, చంద్రశేఖర్‌గౌడ్‌లను నియమించి వినతిపత్రాన్ని అందజేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో పాటు బిసిల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాపోలు పరమేష్, అనంద్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

*మిర్యాలగూడ క్రైం, జూలై 4 (ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా రాణించాలని మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంజమూరి కాటయ్య కోరారు. గత విద్యాసంవత్సర పాఠశాలలో పదవ తరగతి చదివిన శివ, బుష్రా, షేక్ సపాలు ముగ్గురు బాసర ఐటిలో సీట్లు సాధించడం పట్ల మంగళవారం పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించి కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదన్నారు. సీట్ సాధించిన ముగ్గురు విద్యార్థులకు జనయేత్రి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ రూ.2వేల చొప్పున నగదు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరనారాయణ, రాంసింగ్, వీరరాఘవులు, వెంకటయ్య, ఇందుమణి, సందీప్, యాదగిరి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలు సాధించాలి

*బొమ్మలరామారం (ప్రభాతవార్త:*



సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆశయాలు ప్రతి ఒక్కరు సాధించాలని పిఎసిఎస్ చైర్మన్ గుడ బాల నరసింహ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన 77వ వర్ధంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగాల సత్యనారాయణ, కురుమ సంఘం మండల నాయకులు శ్రీశైలం యాదవ్ బండి శివాజీ, బేతాళ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలపై తనిఖీ చేసిన ఏడీఏ అధికారులు

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**

మండల వ్యాప్తంగా వ్యవసాయ విత్తన దుకాణాలను ఏడీఏ వెంకటేశ్వరరావు స్క్వాడ్ బృందం మంగళవారం తనిఖీ చేశారు. పట్టణంలోని అన్నదాత ఫర్టిలైజర్, అన్నపూర్ణ ఫర్టిలైజర్, శ్రీకనకదుర్గ ట్రేడర్స్, మనగ్రోమోర్, పీఏసీఎస్ జూలూరుపాడు కేంద్రాలలోని విత్తనాలను, ఎరువులను తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు ఎవ్వరూ క్రయవిక్రయాలు జరిపినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేసి పంట దిగుబడికి సహకరించాలని డీలర్స్‌ను కోరారు. విత్తనాలు, ఎరువుల పట్ల తగు సూచనలు చేశారు. వలిగొండ అగ్రికల్చర్ ఆఫీసర్ అంజనీదేవీ, పోచంపల్లి



ఎంఏవో ఏఏఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విపత్తులపై విద్యార్థులకు అవగాహన

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**

జాతీయ విపత్తులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎన్‌డీఆర్‌ఎఫ్ కమాండెంట్ జాహిద్‌ఖాన్ అన్నారు. గ్రామసభలో భాగంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు భూధాన్‌పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో జాతీయ విపత్తుపై విద్యార్థులకు ఎన్‌డీఆర్‌ఎఫ్ (10) విజయవాడ ఎండీ జావిద్‌ఖాన్(20) మంది బృందం ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వానాకాలంలో వరదలు వచ్చే ముందు, తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సహాయక చర్యల్లో ఎల్లా పాల్గొనాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు, రసాయన ప్రమాదాలు, ఉరుములు, మెరుపులు సమయాల్లో రైతులు ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలి, ప్రథమ చికిత్స ఎలా అందించాలో విస్తృత అవగాహన కల్పించారు. 2015 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమం కొనసాగుతుందని బృందం తెలిపింది. ఈ



కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీవో బాలశంకర్, ఎన్‌డీఆర్‌ఎఫ్ ఇన్స్‌పెక్టర్ ముఖేష్, సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరిసీతారామరాజు జయంతి సందర్భంగా ఘననివాళి

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలను బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ .. సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని 27 ఏళ్ళ అతి చిన్న వయస్సులోనే తాను నమ్మిన సిద్ధాంతాన్ని అమలు చేసి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి పోరాడిన గొప్ప వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. బ్రిటిష్ పరిపాలనను వ్యతిరేకిస్తూ తన అనుచరులతో వారిని ఆనాటి ప్రభుత్వాన్ని తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారిపై పోరాటం చేసిన ఆయన సేవలను చిరస్మరణీయమనాన్నరు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, పురుగుల నర్సింహా, పట్టూరి



భద్రయ్య, బోడ భాస్కర్, బుంగ యాదయ్య, కే.జనార్ధన్, బోడ దేవస్వామి, పాండు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తొంట భాస్కర్

**మోత్కూరు, ప్రభాతవార్త :**

108 ఉద్యోగులు సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు తొంట భాస్కర్ మంగళవారం తన జన్మదినం సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గాధరి కిషోర్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గాధరి కిషోర్‌కుమార్ శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మోత్కూరు, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మోత్కూరు మండల రైతు బంధు అధ్యక్షులు కొండ సోమల్లు, అడ్డగూడూరు ఎంపీపీ దర్శనాల అంజయ్య, అడ్డగూడూరు మండల సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు శ్రీరాముల అయోధ్య, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా కమిటీ మెంబర్ దాసరి



తిరుమలేష్, మోత్కూరు ఎస్సీ సెల్ మున్సిపాలిటీ అధ్యక్షులు చెడిపల్లి రఘుపతి, మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూలపెల్లి జనార్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ యువజన నాయకులు కూరెళ్ల పరమేష్, తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్‌వీ నాయకులు బాలెంల అరవింద్, మున్సిపల్ అధికార ప్రతినిధి మెంట నాగేష్, నకిరేకంటి శ్రీను, కొమ్ము సైదులు, కూరెళ్ళ రాజశేఖర్, కూరెళ్ళ ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్‌ను సన్మానించిన జర్నలిస్టులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం బిలియా తండాకు చెందిన మాజీ ఆంధ్రభూమి రిపోర్టర్ గుగులోత్ మోతారం నాయక్‌ను ఆలేరు మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్‌గా ఎన్నికైన సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టులు మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, జివిలికపల్లి ఆంజనేయులు, సూర్యం రాజు, పెండెం రవి, ముత్తరాజుపల్లి చంద్రం, ఏశాల కృష్ణ, నాగరాజు, తునికి శ్రీనివాస్, కొండల్,



సక్రు నాయక్, మహేష్, ఆదిమూలం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 510 కాలనీలోని సమస్యలను పరిష్కరించండి

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**



భూధాన్‌పోచంపల్లి మండలంలోని సర్వే నెంబర్ 510లోని కాలనీ వాసులు కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని పురపాలక సంఘం చైర్మన్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ .. మా కాలనీలో రోడ్డు వసతి, డ్రైనేజీ, మంచి నీటి వసతులు కల్పించాల్సిందిగా ఆ వినతిపత్రంలో కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసు, మునునూరి రాము, వల్లబోజు రాము, తోడుపూనూరి యాదగిరి, సూరెపల్లి పాండు, బిట్ల సిద్ధిరాజు, కే.ప్రసాద్, తంతరపల్లి పాండు, బోనగిరి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భట్రాజు కులం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా హేమలత

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



హైద్రాబాద్ ఇంజాపూర్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం మహిళా విభాగం ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షురాలు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ ప్రతికంఠం హేమలత రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమె ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా మండలంలోని ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త ::**



సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలను అర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని అల్లూరి సీతారామరాజు యువజన సంఘం సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం అల్లూరి జయంతిని పురస్కరించుకుని ఆత్మకూరు(ఎం) మండలంలోని కొరటికల్ గ్రామంలో మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు.

# అండర్ డ్రైనేజి పనులను ప్రారంభించిన ఎంపీపీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం బిలియా నాయక్ తండాలో గ్రామపంచాయతీ నిధులతో అండర్ డ్రైనేజ్ పనులను మంగళవారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలు నిధుల నుండి రూ.3లక్షల ఖర్చుతో అండర్ డ్రైనేజ్ పనులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి భాస్కర్ నాయక్, ఉపసర్పంచ్ లచ్చి రామ్‌నాయక్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు మోతి రామ్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ నరసింహులు నాయక్, మాజీ ఎంపీటీసీ గుగులోతు లచ్చిరాం నాయక్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో పనులు పూర్తిగావించాలి

**అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలి**
**మంత్రి జగదీష్‌రెడ్డి**



**ప్రభాతవార్త, సూర్యాపేట :** నూతన సమీకృత కలెక్టరేట్ పనుల్లో ఎక్కడా కూడా రాజీ పడకుండా పనుల్లో మరింత వేగం పెంచాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతక ండ్ల జగదీష్‌రెడ్డి సంబంధిత అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్‌తో కలిసి పట్టణంలోని కుడకుడలో నూతన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుందరీకరణలో భాగంగా గ్రీనరీ ఎక్కువగా ఉండాలని, ప్రారంభోత్సవం అనంతరం సభా ప్రాంగణం స్థల పరిశీలన చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టరేట్‌లోని అన్ని గదులను శాఖల వారీగా జరుగుతున్న పనులను, చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. చేపడుతున్న పనుల్లో ఎక్కడా కూడా రాజీ పడకుండా అన్ని పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. కాంపౌండ్ వాల్, రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని, వర్కర్లను పెంచి అన్ని పనులను త్వరలో పూర్తి అయ్యేలా చూడాలని త్వరలో సీఎం కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభించుకునేలా సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలని, ఎక్కడ కూడా పనుల్లో జాప్యం లేకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ నర్సింహనాయక్, డిఆర్‌ఓ రాజేంద్రకుమార్, మున్సిపల్ కమీషనర్ రామానుజులరెడ్డి, తహసీల్దార్ వెంకన్న, గుత్తేదారులు, జడ్పీటీసీ జీడి భిక్షం, ఎంపిపి రవీందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి హుండీ ఆదాయం రూ.1,85,96,202



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో భక్తులు హుండీలలో సమకూర్చిన మొక్కలను కొండ కింద గల సత్యనారాయణస్వామి వ్రత మండపంలో మంగళవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీత పర్యవేక్షణలో దేవస్థాన సిబ్బంది లెక్కించారు. ఈ మేరకు కార్యనిర్వహణాధికారి పాత్రికేయులతో మాట్లాడుతూ .. శ్రీస్వామి వారి హుండీని 19 రోజుల క్రితం లెక్కించడం జరిగిందని, శ్రీస్వామి వారి ఆదాయం మొత్తం రూ.1,85,96,202 రాగా ఇందులో మిశ్రమ బంగారం 159 గ్రాములు, మిశ్రమ వెండి 7.3 కేజీలు అదేవిధంగా విదేశీ రూపాయలు అయిన అమెరికా డాలర్లు 1,249, యూఏఈ ధీరామ్స్ 61, రియల్స్ 22, ఆస్ట్రేలియా డాలర్స్ -150, కెనడా డాలర్స్ -5, ఒమన్ బైసా -1, కతార్ 2, యూరోప్ -30, థాయిలాండ్ బాథ్స్ -60 ,ఇండోనేషియా -50,000, కువైట్ -1 1/2, బహరైన్ 1/2లు సమకూరాయని వివరించారు.



# హరితహారం లక్ష్యాన్ని సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలి

**గ్రామపంచాయితీ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి**



**ప్రభాతవార్త, సూర్యాపేట :** హరితహార కార్యక్రమం ఒక ఉద్యమంలా కొనసాగాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన హరితహార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితోత్సవంలో భాగంగా ఇప్పటి వరకు 12.69 లక్షల మొక్కలు నాటినందుకు రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. జిల్లా శాఖలకు ఇచ్చిన లక్ష్యం ప్రకారం ఎక్కడా కూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆయా శాఖల అధికారులు నిబద్ధతతో వచ్చే సెప్టెంబర్ నాటికి లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఇతర ప్రాంతాలతో పాటు అన్ని దేవాలయాల్లో దైవ సంబంధిత మొక్కలు రుద్రాక్ష, రావి, మర్రి, కదంబం, మారేడు అలాగే జమ్మి మొక్కలను ప్రతి దేవాలయంలో వంద చొప్పున స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో నాటాలని సూచించారు. మొక్కలు నాటుట కొరకు గ్రామపంచాయితీల్లో లక్ష్యం మేర స్థలాల గుర్తింపు, మొక్కల సేకరణ, సంరక్షణ, వాచర్ల ఏర్పాటు, అలాగే కూలీల మొబలైజేషన్‌తో ఒక పటిష్ట ప్రణాళిక తయారు చేసి సత్వరమే అందించాలని ఆదేశించారు. మండల స్థాయిలో మొక్కలు పురోగతికి ఎంపీడీవోలతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేస్తూ విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మంజూరైన గ్రామపంచాయితీ భవనాల నిర్మాణ పనుల పురోగతిలో వేగం పెంచి ఈ నెల 10 వరకు పూర్తి చేయాలని సూచించారు. ఇరిగేషన్ భూములు, చెరువు కట్టలపై సంపద వనాల మొక్కలు విరివిగా నాటాలని తెలుపుతూ ఇంకా నీటి సదుపాయం, విద్యుత్ ఏర్పాటు చేయని వైకుంఠదామాలలో సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం శాఖల వారీగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, డిఆర్‌డివో కిరణ్‌కుమార్, డిఎఫ్‌వో సతీష్‌కుమార్, డీపీవో యాదయ్య, ఇరిగేషన్, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎపీవోలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డికి దళిత మహిళల నుండి నిరసన, నిలదీసిన కార్యకర్తలు

**-ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు, ప్ల కార్డులు ప్రదర్శన**
**-గ్రామంలో కొద్దిసేపు ఉద్రిక్తత**



**భువనగిరి ప్రభాతవార్త :** భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి అనంతరం గ్రామంలో దళిత మహిళల నుండి తీవ్ర నిరసన ఎదురైంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదంటూ కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యేను అడుగడుగున నిలదీశారు. ప్లే కార్డులతో నిరసన తెలుపుతూ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు, బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకారులను అడ్డుకోవడంతో గ్రామంలో కొద్దిసేపు ఉద్రిక్తత ఏర్పడింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎన్నికల సమయం





దగ్గర పడుతున్న నేపథ్యంలో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు అధికార పార్టీ వేగవంతం చేస్తుంది. అందులో భాగంగా భువనగిరి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో పైళ్ల శేఖర్‌రెడ్డి గత 15 రోజులుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా మంగళవారం భువనగిరి మండలం అనంతరం గ్రామంలో పాల్గొనడానికి వెళ్లగా గ్రామపంచాయతీ వద్ద దళితులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. దళిత బంధు పథకాన్ని తమ గ్రామానికి చెందిన ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని, దళిత మహిళలు ఎమ్మెల్యేను నిలదీశారు. పక్క ఊరైన తాజ్పూర్‌లో 25 మంది దళితులకు ఇచ్చి తమ గ్రామానికి ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. గతంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని హామీ ఇచ్చి ఐదు లక్షల మాత్రమే మంజూరు చేసి దాని నిర్మాణాన్ని మధ్యనే ఆపివేశారని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. దళితులకు మూడెకరాల భూమి ఏమైందన్నారు. తమ గ్రామానికి ఎటువంటి అభివృద్ధి నిధులు మంజూరు చేయక కక్షపూరితతో వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు, దళితులు ఆరోపించారు. ఎన్నికలు దగ్గర పడుతున్నాయని అభివృద్ధి కార్యక్రమాల పేరుతో గ్రామాలకు వస్తున్నారని ఆందోళనకారులు విమర్శించారు. ఓట్ల కోసం రెండు బీసీ కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని 5,5 లక్షల మంజూరు చేశారు. వాటి నిర్మాణాలు కూడా గతంలో ఇచ్చిన హామీల మాదిరిగానే ఉంటాయని, కావున ఆ రెండు బీసీ కమ్యూనిటీ వాళ్లకు పూర్తి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో అడుగుడుగునా ఆందోళనకారులు ఎమ్మెల్యేను నిలదీశారు. ఈ నేపథ్యంలో పోలీసులు, బిఆర్ఎస్ శ్రేణులు, నాయకులు దళితులను, కాంగ్రెస్ నాయకులను అడ్డుకున్నారు. ఆందోళనకారులకు బిఆర్ఎస్ శ్రేణులకు మధ్య మాటా మాటా పెరిగి తీవ్రవాగ్వివాదం జరిగింది. ఒకరిని ఒకరు దూషించుకున్నారు. అధికార పార్టీ నాయకులు, శ్రేణులు ఆందోళనకారులను ఇష్టానుసారంగా దూషించారు. ఈ నేపథ్యంలో కొద్దిసేపు ఎమ్మెల్యే పాల్గొన్న ప్రతి కార్యక్రమంలో ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను పంపించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీకర్, కొండల్ రెడ్డి, వెంకటేష్, మాజీ ఎంపీపీ ఎర్ర కల్లమ్మ, మహేష్, రాజలింగం శ్రీనివాస్, నితిన్, వేణు, శ్రీరాములు, పాండు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారు: ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

తనకు గ్రామం అంటే ఎంతో అభిమానం అని, ఆ గ్రామ అభివృద్ధికి ఎన్నో నిధులను మంజూరు చేశామని, వాస్తవాలు తెలవకుండా కాంగ్రెస్ నాయకులు దళిత మహిళలను రెచ్చగొట్టి రాజకీయం చేస్తున్నారని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆగ్రం వ్యక్తం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి వెళ్లిన తనను కొంతమంది కాంగ్రెస్ నాయకులు దళితులను వెంటేసుకుని వారిని తప్పుదోవ పట్టించి అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డు తగిలే ప్రయత్నం చేశారిన ఎమ్మెల్యే అన్నారు. దళిత బంధు పథకాన్ని ప్రతి గ్రామానికి ఐదుగురుకు మాత్రమే ఇస్తున్నామని, ఆ గ్రామంలో ఉన్న దళితులంతా ఏకగ్రీవంగా 5 పేర్లను పంపిస్తే వారికి వర్తింపజేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా అనంతరం గ్రామంలో సైతం ఐదుగురు పేర్లు ఇవ్వమంటే ఇవ్వకుండా ఇటువంటి ఆందోళన చేసి ప్రజాభివృద్ధి కార్యక్రమాలకు అడ్డు తగులుతున్నారని ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.